


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం




•సంపుటి : 4 •సంచిక : 213 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శుక్రవారం 30 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-



# అధికారులకు భారీ సెగ..
# హైడ్రా మరో సంచలన నిర్ణయం!

**అక్షరవిజేత తెలంగాణ :** ఇప్పుడు తెలంగాణలో "హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్" (హైడ్రా) ఎంత హాట్ టాపిక్ అనేది తెలిసిన విషయమే. ఇప్పటికే పలు సంచలన నిర్ణయాలు.. వ్యూహాత్మకంగా వాటి అమలుతో హైడ్రా సంచలనంగా మారింది. అక్రమ నిర్మాణం అని తేలితే విరుచుకుపడిపోతుంది. ఈ నేపథ్యంలో మరో సంచలన నిర్ణయం తీసుకుంది.

అవును.. తెలంగాణలో అత్యంత హాట్ టాపిక్ గా మారిన హైడ్రా.. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారికి సింహ స్వప్నంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హైడ్రా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా... ఎఫ్.ఎల్.టీ పరిధిలో నిర్మాణాలకు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులకు సిద్ధమైంది.

ఇందులో భాగంగా... ఇలాంటి అనుమతులు ఇచ్చిన ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్ కు హైడ్రా సిఫారసు చేసింది. ఇదే సమయంలో హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీలో అక్రమంగా అనుమతులు ఇచ్చిన అధికారుల లిస్ట్ ను ప్రిపేర్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

వాస్తవానికి నగరంలో చాలా మంది చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన విషయం ప్రభుత్వాలకు, అధికారులకు తెలియంది కాదనే చెప్పాలి. అయితే ఈ విషయంలో అధికారుల అలసత్వమో.. లేక, మరేదైనా కారణమో కానీ అవిరామంగా అక్రమ నిర్మాణాలు హైదరాబాద్ లో జరిగాయని అంటుంటారు. అంటే.. ఈ పాపంలో అధికారులదీ భాగం ఉందన్నమాట!

దీంతో... అక్రమ నిర్మాణాలు చేపట్టినవారే కాదు.. నిబంధనలకు నీళ్లొదిలి వారికి సహకరించిన అధికారులపైనా హైడ్రా దృష్టి సారించింది. ఆయా ప్రాంతాల్లో పనిచేసిన అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వహించడంలో నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్న నేపథ్యంలో.. ఆ అధికారుల లెక్క తేల్చాలని హైడ్రా ఫిక్సయ్యిందని అంటున్నారు.

కాగా.. ఇప్పటివరకూ 18 ప్రాంతాల్లో చిన్నా పెద్దా అంతా కలిపి సుమారు 200 కు పైగా నిర్మాణాలను హైడ్రా కూల్చివేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సుమారు 50 ఎకరాల వరకూ చెరువుల భూములను, ప్రభుత్వ భూములను పరిరక్షించినట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇన్ని అక్రమ నిర్మాణాలను అనుమతులు ఇచ్చిన అధికారులపైనా దృష్టి సారించినట్లు సమాచారం.

## హైడ్రా పేరుతో అవినీతికి పాల్పడితే... సీఎం వార్నింగ్

మరోపక్క హైడ్రా పేరు చెప్పి కొంతమంది అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలూ వినిపిస్తున్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని.. గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డుపెట్టుకుని డబ్బులు అడుగుతున్నట్లు తెలిసిందని.. అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని.. అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

# తెలంగాణలో ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు..

## ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



**అక్షరవిజేత తెలంగాణ :** తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. తూర్పు మధ్య బంగాళాఖాతం, ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని.. పైకి వెళ్లేకొలది దక్షిణం వైపు వంగి ఉందని వాతావరణశాఖ తెలిపింది. దీని ప్రభావంతో ఉత్తర బంగాళాఖాతంలో అల్ప పీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ అల్పపీడనం రెండురోజులు పశ్చిమ, వాయువ్యం దిశగా ప్రయాణిస్తూ దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాలకు చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ క్రమంలో తెలంగాణలో ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల తో పాటు ఖమ్మం, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది. ఇక శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# తెలంగాణ డిస్కంలో రికార్డు స్థాయి విద్యుత్ వినియోగం..



**అక్షరవిజేత తెలంగాణ :** తెలంగాణలో డిస్కంలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరుకున్నది. గురువారం ఉదయం 7.30 గంటలకు రికార్డు స్థాయికి చేరుకుందని.. ఈ ఏడాది ఈ సీజన్‌లో 15,573 మెగావాట్లకు విద్యుత్ వినియోగం పెరిగిందని జెన్, ట్రాన్స్‌కో సీఎండీ తెలిపారు. గతేడాదిలో ఈ సీజన్‌లో అత్యధికంగా 14,816 మెగావాట్లు వినియోగం నమోదైందని.. గతేడాదితో పోలిస్తే 5.11శాతం అత్యధిక వినియోగమని పేర్కొన్నారు. గతేడాది మార్చిన 15,623 మెగావాట్ల రికార్డు విద్యుత్ వినియోగం రికార్డయ్యిందని.. అత్యధికంగా మార్చి 14న 308.54 మిలియన్ యూనిట్లు వినియోగించినట్లు తెలిపారు.

ఆగస్టు నుంచి ఇప్పటి వరకు 266.14 మిలియన్ యూనిట్లు సరఫరా చేశామని.. గతేడాది ఆగస్టు సమయంలో 250.25 మిలియన్లు సరఫరా అయ్యిందని.. గతేడాదితో పోలిస్తే 6.35శాతం ఎక్కువ అని పేర్కొంది. పీక్ ఖరీఫ్ సీజన్ అయిన సెప్టెంబర్, అక్టోబర్‌లో 17వేల మెగావాట్ల వరకు డిమాండ్ ఉండవచ్చుని.. వ్యవసాయంతో పాటు ఇతర వినియోగదారులకు అవసరమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు డిస్కమ్‌లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించినట్లు వివరించారు.

# నా ఇంటిని కూల్చివేయొచ్చు

## సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు



**అక్షరవిజేత హైదరాబాద్ :** హైడ్రా నోటీసులపై సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి స్పందించారు. 2015లో అమర్ సొసైటీలో ఇంటిని కొనుగోలు చేశానని తెలిపారు. తనకు ఇల్లును అమ్మిన యజమాని అన్ని అనుమతులతోనే ఇంటిని నిర్మించారని చెప్పారు. కొనుగోలు చేసేటప్పుడు బఫర్ జోన్‌లో ఉందని యజమాని చెప్పలేదు. తన ఇల్లు బఫర్ జోన్‌లో ఉందని ఇప్పుడు తనకు నోటీసులు వచ్చాయి. నిబంధనల ప్రకారం లేకుంటే కూల్చేయొచ్చు. సమయం ఇస్తే ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోతాను అని తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు.

తిరుపతి రెడ్డి ఇంటికి హైడ్రా అధికారులు గురువారం నోటీసులు అంటించారు. మాదాపూర్‌లోని అమర్ కో ఆపరేటివ్ సొసైటీలో తిరుపతి రెడ్డి నివాసం ఉంటున్నారు. ఆ ఇల్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో నోటీసులు అంటించారు. మరోవైపు దుర్గం చెరువును అనుకుని ఉన్న కావూరి హిల్స్, నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ సొసైటీ వాసులకు కూడా నోటీసులు జారీ చేశారు. నెలలోపు అక్రమ నిర్మాణాలను కూల్చేయాలని నోటీసుల్లో హైడ్రా అధికారులు పేర్కొన్నారు.

# కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు గారు నారాయణఖేడ్



అక్షరవిజేత,కంగ్టి : నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోనీ బస్వ ప్రదీప్ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు గారు నారాయణఖేడ్ అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రతి పేదవానికి మరియు రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు మరియు గత ప్రభుత్వం ఎంతో మంది కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆపడం జరిగింది వాళ్లు కాంగ్రెస్ పార్టీ అని తెలిస్తే చాలు వాళ్ళ చెక్కులను ఆపి వారికి అనేక ఇబ్బందులు పెట్టడం జరిగేది 4 సంవత్సరాల నుండి వారు ఆపిన చెక్కులను కూడా మేం వచ్చాక లబ్ధిదారులకు అందివ్వడం జరిగింది కానీ మా ప్రభుత్వం పార్టీలకతీతంగా పేద మధ్య తరగతి ప్రజలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందివ్వడం జరుగుతుంది ఎమ్మెల్యే గారు అన్నారు మరియు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ప్రభుత్వ ఉన్నతధికారులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

**-ప్రజలకు అందుబాటులో వైద్యురాలు డాక్టర్ నవత**

**-నిరంతర వైద్య సేవలతో తగిన గుర్తింపు**

**-ఉత్తమ అధికారిగా ప్రజల ప్రశంసలు**



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: వర్షాకాలం దృష్ట్యా ఈగలు, దోమలు అధికంగా వృద్ధి చెంది..ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే ప్రమాదం నుంచి రక్షించేందుకు..మొగుళ్లపల్లి మండల వైద్యురాలు డాక్టర్ నవత ప్రజలకు అందుబాటులో ఉంటూ..ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ..నిరంతర వైద్య సేవలతో తగిన గుర్తింపు పొందుతూ..వైద్యాధికారిగా మండల ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటుంది. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి వైద్య పరీక్షలు చేపట్టగా..విశేష స్పందన లభించింది. ఓపి వైద్య పరీక్షలకు వచ్చిన గర్భిణీ స్త్రీలు, పేషెంట్లకు వైద్య పరీక్షలను చేసి, తగు సూచనలను ఇచ్చారు. వర్షాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా ఉండాలంటే..దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా ఏ విధంగా జాగ్రత్త వహించాలో వివరించారు. ఆమె వైద్య వృత్తిపై చూపిస్తున్న మమకారాన్ని మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఇలాంటి అధికారి మొగుళ్లపల్లి మండలానికి దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని, పేషెంట్లను రోగిగా కాకుండా..ఒక తోటి మనిషిగా..మానవత్వం చూపిస్తూ..మమకారంతో వైద్య పరీక్షలు చేయడం మొగుళ్లపల్లి మండల ప్రజలకు దొరికిన ఒక గొప్ప వరంగా భావిస్తున్నామని మండల ప్రజలు, మేధావులు అంటున్నారు.

# మానవత్వం పరిమళించిన వేళ

**-నిరుపేద దళితురాలి మృతదేహానికి దహన సంస్కారాలు**

**-జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ సేవలు అమోఘం**



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన బొచ్చు సౌందర్య గత కొంతకాలంగా కిడ్నీల సమస్యతో బాధపడుతూ.. అనారోగ్యంతో మృతి చెందింది. బొచ్చు సౌందర్య కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో..ఆమెకు దహన సంస్కారాలను కూడా చేయలేని పరిస్థితి ఆ కుటుంబానికి ఏర్పడడంతో..కొందరి యువకుల ద్వారా జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ సమాచారం తెలుసుకుని మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. గురువారం ఆమె స్వగృహానికి చేరుకొని..మృతదేహానికి నమస్కరించి..ఆ కుటుంబానికి నేనున్నాననే ధీమాను కల్పించి..ఆమె అంత్యక్రియలను తన సొంత ఖర్చులతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అదేవిధంగా తన దశదినకర్మకు అయ్యే ఖర్చులన్నింటినీ తానే భరిస్తానని హామీనిచ్చారు. ఇంతటి మానవత్వాన్ని ప్రదర్శించిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీని ప్రజలు అభినందిస్తున్నారు. ఇలాంటి మానవత్వ విలువలతో ఎందరో అభాగ్యుల పాలిట దైవమై నిలిచే అయిలి మారుతీ ఉన్నత సేవలతో మరింత పేరు ప్రఖ్యాతులు గాంచాలని మేధావులు ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ ఫౌండేషన్ మండల ఇన్చార్జి నేర్పటి అశోక్, టేకుమట్ల మండల ఇంచార్జ్ జెట్టి రమేష్, చిట్యాల మండల ఇన్చార్జి రాజ్ నాయక్, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, గ్రామస్తులు నేర్పటి శ్రీనివాస్, నేర్పటి స్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియను నూరు శాతం పూర్తి చేస్తాం

**-జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ**



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పార్థసారథి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఓటరు మెర్జింగ్, ఓటరు జాభితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అభ్యంతరాలు, పిర్యాదులు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 11 మండలాల పరిధిలో 248 గ్రామ పంచాయతిల పరిధిలో 2092 వార్డులున్నట్లు తెలిపారు. వచ్చే నెల 6వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉన్నదని, అందువల్ల గ్రామ పంచాయతీ వార్డుల వారిగా కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా ఓటరు జాభితా మెర్జింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. టి.ఈ. పోల్ సాఫ్ట్ వేర్ నందు ఓటరు జాభితా మెర్జింగ్ జరుగుతున్నదని, జిల్లాలో ఇప్పటి వరకు 50 శాతం వరకు ఓటరు జాభితా మెర్జింగ్ పూర్తి చేశామని, మిగిలిన 50 శాతం రానున్న రెండు రోజుల్లోపూర్తి చేస్తామని అన్నారు.



సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నామని, ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. 9వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లాలో సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సెప్టెంబర్ 21 వ తేదీన వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణ రావు, జడ్పి సీఈవో విజయలక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు



అక్షర విజేత / పరకాల ప్రతినిధి గురువారం క్యాంప్ కార్యాలయం నందు సిఎంఆర్ఎఫ్ చెక్కులను , కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్బంగా ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు

పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు

నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు

కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయాలని పిలుపునిచ్చారు

పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# పాఠశాలలో క్రీడా పోటీలు



అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో: జాతీయ క్రీడాదినోత్సవం ఆగస్టు 29.(ద్యాన్ చంద్ ..జయంతి ) సందర్బంగా ఎంపీ పీ ఎస్ నేర్పల్లి పాఠశాల లో కబడ్డీ, ఖో ఖో,పరుగుపంధం (రన్నింగ్ ) క్యారమ్స్ మొదలగు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఆటలు ఆడటం వల్ల శారీరక, మానషిక వికాసం, ఆనందం,పోటీతత్వం, పట్టుదల,విద్యార్థులు మధ్య స్నేహాభావం పెరుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గం జనార్దన్ విద్యార్థులకు తెలియచేసారు. ఈ క్రీడ పోటీలు కార్యక్రమం లోఉపాధ్యాయులు వెంకటేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

**-వైద్యాధికారి డాక్టర్ హరిచందన సూచన**





అక్షర విజేత, దేవరపల్లి తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యాదవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యాదవోలు గ్రామం ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ హరిచందన పర్యవేక్షణలో 84 మందికి పరీక్షలు నిర్వహించారు వారిలో 12 మంది జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించి వారికి మందులను అందజేశారు. స్కూల్ పిల్లలకు ఐఎఫ్ఏ మందులను పంపిణీ చేశారు. సందర్భంగా డాక్టర్ హరి చందన మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చు వ్యాధులపై నిర్లక్ష్యంగా ఉండకుండా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటే జ్వరాల బారిన పడకుండా ఉంటారని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సూపర్వైజర్స్, ఎం ఎల్ హెచ్పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు

# భాష్యం స్కూల్లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**అక్షర విజేత, దేవరపల్లి** గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం దేవరపల్లి భాష్యం స్కూల్ నందు తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు తెలుగులో వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి. పేరయ్య నాయుడు మాట్లాడుతూ వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటామని, శ్రీకృష్ణదేవరాయలు దేశ భాషలందు తెలుగులెస్స అని కొనియాడారని, నికోలా డి కాంటే అనే వెనిస్ యాత్రికునిచే ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని పేర్కొన బడిన భాష తెలుగు భాష అని అన్నారు. ఈ కార్యక్రమంలో చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా,వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాన్యులకు అందుబాటులో పల్స్ హాస్పిటల్

**- పల్స్ హాస్పిటల్ ప్రారంభించిన డాక్టర్ కందుల సాయి, డాక్టర్ గూడూరి శ్రీనివాస్**





**అక్షర విజేత, రాజమహేంద్రవరం** పేద, మధ్య తరగతి, సామాన్యులకు పల్స్ హాస్పిటల్ అందుబాటు లో ఉంటుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ కందుల సాయి, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం రాజమండ్రి తిలక్ రోడ్ లోని పల్స్ హాస్పిటల్ హార్ట్ ఇన్స్టిట్యూట్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కందుల సాయి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్లు మాట్లాడుతూ రాజమండ్రి రూరల్ దివాన్ చెరువులో ఉన్న విజయభారతిచెస్ట్ఇన్స్టిట్యూట్ హాస్పిటల్కు అను బంధంగా పల్స్ హాస్పిటల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుండె ఊపిరితిత్తుల వ్యాధులకు సంబంధించిన హాస్పిటల్ నగరంలో అందుబాటులో ఉండాలని సదుద్దేశంతో తిలక్ రోడ్డులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పల్స్ హాస్పిటల్లో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ వంశీకృష్ణరాజు, ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు లక్ష్మణ్, డాక్టర్ అన్వేష్, డాక్టర్ హితేష్ చరణ్ హాస్పిటల్ లో వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. అత్యాధునికమైన వైద్య పరికరాలతో వైద్య సేవలు పేద, మధ్యతరగతి, సామాన్యులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యువ డాక్టర్లు హైదరాబాద్ రాజమండ్రి వంటి నగరాలలో ప్రముఖ హాస్పిటల్ లో వైద్య సేవలు అందించిన అనుభవం ఉందని పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో మెట్రో నగరాలకు వెళ్లకుండా రాజమహేంద్రవరంలోని గుండె ఊపిరితిత్తులకు వైద్య సేవలు లభిస్తాయని అన్నారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లా ప్రజలకు ఈ హాస్పిటల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. తక్కువ ధరలకే ఆధునిక టెక్నాలజీతో వైద్య సేవలు అందిస్తున్నారని వీటిని రాజమహేంద్రవరం తో పాటు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

# ఘనంగా క్రీడా, తెలుగు భాషా దినోత్సవాలు



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవంతో పాటు తెలుగు వ్యవహారిక భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అధ్యక్షతన తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు వ్యవహారిక భాషా దినోత్సవాన్ని నిర్వహించి తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలుగు భాషను కాపాడుకోవాల్సిన విధానాన్ని తెలుగు అధ్యాపకులు రేణు బాబుగౌడ్ వివరించారు. కళాశాల స్పోర్ట్స్ కమిటీ కో-ఆర్డినేటర్ రఫీక్ ఆధ్వర్యంలో ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల జీవితంలో క్రీడల ప్రాధాన్యత ఏమిటో వివరించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలియజేశారు.

# గ్రామీణ స్థాయిలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదుకు నాయకులు కృషి చేయాలి : పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్..





**అక్షర విజేత,పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట్ భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గ్రామీణ స్థాయిలో బిజెపి సభ్యత్వ నమోదుకు నాయకులు కార్యకర్తలు విశేషంగా కృషి చేయాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ పేర్కొన్నారు... గురువారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి రాష్ట్ర స్థాయి పిలుపుమేరకు ప్రతి బూతులో 200 మందికి పైగా తగ్గకుండా సభ్యత్వ నమోదు చేయించాలన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలన్నారు.. మెదక్ జిల్లాలో పెద్దశంకరపేట మండలంలో అత్యధిక స్థాయిలో బిజెపి పార్టీలో సభ్యత్వం చేయించేలా ప్రణాళికలు రూపొందించుకొని కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు.. బిజెపిలో సభ్యత్వం పొందడానికి 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని పేర్కొన్నారు.. సెప్టెంబర్ రెండవ తేదీ నుండి సభ్యత నమోదు ప్రారంభమవుతుందని వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్ మంగలి కృష్ణ సుభాష్ అంజయ్య సురేష్ విజయ్ కుమార్ రాజు తదితరులు ఉన్నారు.

# వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి

**-పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్..**



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:** వినాయక చవితి పండుగ పురస్కరించుకొని గురువారం నాడు పెద్ద శంకరంపేట మండల పరిధిలో నీ ఉత్తులూర్ గ్రామంలో ఎస్సై శంకర్ వివిధ కులాల పెద్దలు, రాజకీయ నాయకులతో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శంకర్ మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలన్నారు. వినాయక మండపాల వద్ద భారీ శబ్దాలు వచ్చే బాక్సులకు అనుమతి లేదన్నారు. ప్రతిరోజు గణేష్ మండపాల వద్ద సభ్యులు రోజుకు ఇద్దరు వాలంటరీగా బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున నిమజ్జనం సమయంలో డీజే సౌండ్స్ పెట్టవద్దన్నారు. వర్షాల నేపథ్యంలో చెరువులు, కుంటల వద్దకు ఈత వచ్చిన వారు మాత్రమే వెళ్లాలన్నారు. కరెంట్ వైర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలాంటి ఘర్షణలకు చోటు లేకుండా శాంతియుత వాతావరణం లో పండగలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట పోలీస్ సిబ్బంది నాయకులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి అమ్మవార్లకు వైభవంగా స్వర్ణరథోత్సవం





**అక్షరవిజేత,శ్రీశైలం :** శ్రీశైల మహాక్షేత్రం ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం శ్రీ స్వామి అమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది.స్వర్ణరథోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అనంతరం ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. ఆలయమహాద్వారం ముందుభాగం నుంచి ఆలయ నాలుగు మాడవీధులగుండా ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది.సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో కోలాటం, చెక్కభజన మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.అధికసంఖ్యలో భక్తులు రథోత్సవాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి,స్వర్ణరథోత్సవాన్ని

దేవస్థానానికి విరాళంగా అందజేసిన వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు, కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు దంపతులు, అర్చకస్వాములు, వేదపండితులు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు,శివసేవకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సవర్ లచ్చమ్మ గుడి నిర్మాణానికి ఆర్థిక సాయం

**- గుడి నిర్మాణానికి 80 వెయ్యిల ఆర్థిక సాయం**

**- మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి**





గుడి నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన కిషన్ రెడ్డి

**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో ఎస్సీ కాలనీలో కుల దేవత అయినటువంటి సవార్ లచ్చమ్మ గుడి నిర్మాణ పనుల కోసం ఎస్సీ కాలనీ వాసులు అందరూ కలిసి గ్రామ మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డిని కలిసి గుడికి సంబంధించిన వివరాలు తెలియజేసి గుడికి మీ వంతు ఆర్థిక సహాయం చేయాలి అని కాలనీ వాసులు అడగగా వెంటనే స్పందించిన నూకల కిషన్ రెడ్డి కాలనీలో ఉన్నటువంటి సవార్ లచ్చమ్మ గుడికి వచ్చి గుడిని పరిశీలించి తప్పకుండా నా వంతు సహాయంగా ఒక 80.000 వేల రూపాయలు ఆర్థిక సహాయం తప్పకుండా చేస్తా అని హామీ ఇచ్చారు గుడికి సంబంధించిన మరమ్మత్తులు స్లాపు కొరకు వినియోగించుకోండి అని చెప్పాడు దీంతో అక్కడ ఉన్నటువంటి కాలనీవాసులందరూ సంతోషం వ్యక్తం చేశారు అడగగానే ఆర్థిక సహాయం చేస్తా అన్నందుకు ప్రజలందరూ సంతోషించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పులుసు రజిత చిరంజీవి వార్డు మెంబర్ బోడపట్ల రవి వడ్లకొండ వెంకన్న మహేష్ వడ్లకొండ రవి శ్రీకాంత్ ఎస్ కె. యాకుబ్ కాలనీవాసులందరూ పాల్గొన్నారు

# అగ్నిమధనంతో మొదలైన త్రిధానాత్మక పవిత్రోత్సవ యాగం...



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** భూపాలపల్లి మంజూర్ నగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రథమ వార్షికోత్సవ, పవిత్రోత్సవ కార్యక్రమాలల్లో భాగంగా నేడు అగ్నిమధనం చేసి పవిత్రోత్సవ యాగాన్ని నిర్వహించిన వేద పండితులు.

ఇట్టి కార్యక్రమంలో బంధు మిత్ర సమేతంగా పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి – జ్యోతి మరియు భూపాలపల్లి భక్త జనం పాల్గొన్నారు.

# షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేయాలి

**–ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా**

**–సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు.**




**అక్షర విజేత నర్సంపేట/** షరతులు లేకుండా అర్హులైన రైతులకు 2,00,000 రుణ మాఫీ చేయాలని సీపీఎం పార్టీ ఆద్వర్యం లో ఈ రోజు నర్సంపేట లోని ఆర్డి వో ఆఫీసు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం లో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ఈసంపెల్లి బాబు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం గత నెలపదిహేను రోజులుగా రుణ మాఫీ ప్రక్రియ జరుగుతున్నదని , కానీ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన షరతులవల్ల ఈ రోజువరకు 50శాతం రైతాంగానికి కూడా రుణ మాఫీ జరుగలేదని, రాష్ట్రం లో రుణ మాఫీకి అర్హులైన రైతులు 42లక్షలకు పైగా ఉన్నప్పటికీ ఈ రోజు వరకు సగం మంది రైతులకు రుణ మాఫీ అందలేదని అన్నారు, అర్హులైన రైతుల రుణాలు 31వేల కోట్లు ఉన్నప్పటికీ ఈ రోజు వరకు రైతుల ఖాతాల్లో 18వేల కోట్ల వరకు మాత్రమే జమ చేశారని, ప్రస్తుతం వివిధ రకాల ఆంక్షలతో అర్హులైన రైతులకు రుణమాఫీ అందడం లేదని, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్ అధికారుల తప్పిదం వల్ల అర్హులైన రైతులకు కూడా రుణమాఫీ వర్తించడం లేదు, ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ 2లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు, తదనంతరం వివిధ డిమాండ్లతో. ఆర్డీవో కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య సమ్మయ్య, కొరబోయిన కుమార స్వామి, జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ , బోల్ల సాంబయ్య, మండల నాయకులు బుర్రి ఆంజనేయులు అన్వర్, పెండ్యాల సారయ్య, కట్కూరి శ్రీనివాస రెడ్డి, కత్తి కట్టయ్య, కమతం వెంకటేశ్వర్లు, గడ్డమీది బాలకృష్ణ, లక్క రాజు, కలకోట అనిల్ వజ్జంతి విజయ, జగన్నాధం కార్తీక్, ఉదయగిరి నాగమణి,దాసరి నరేష్,ఇంద్ర, విలియం కేరి,యాక లక్ష్మి, రాజేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తీసుకోవాలి : తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి



**అక్షర విజేత, దేవరపల్లి,** జిల్లా కలెక్టర్, తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వారి ఆదేశముల మేరకు దేవరపల్లిమండలం లో గల అన్ని గ్రామాల ప్రజలకు రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మండపాలు లో గణపతి విగ్రహాల ఏర్పాటు కొరకు తహశీల్దార్ కార్యాలయము నందు సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు తీసుకోవాలని దేవరపల్లి మండల తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటు కొరకు తప్పని సరిగాఅనుమతులు తీసుకొనవలసిందిగా తెలియజేయడమైనది. మట్టి విగ్రహాలు మాత్రమే ఏర్పాటు చేసుకుని పర్యావరణపరిరక్షణకు సహకరించాలని తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి పేర్కొన్నారు.

# బిజెపి పార్టీని బలపరచండి..

**–సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు జన్నే మొగిలి**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** పార్టీని సంస్థగతంగా నిర్మాణం చేయడంలో బిజెపి నాయకులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బిజెపి పార్టీని బలపరిచి..సంస్థగతంగా బలపడి..స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ బావుటా ఎగురవేసేందుకు సైనికులు వలె పని చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు జన్నే మొగిలి బిజెపి నాయకులకు పిలుపునిచ్చారు. గురువారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి యాదవ్ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు జన్నే మొగిలి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని 37 పోలింగ్ బూత్ ఇన్చార్జిలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి పోలింగ్ బూత్ లో 200 మంది సభ్యత్వం తీసుకునేలా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మెజార్టీ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకునేలా చొరవ చూపాలని, ప్రధాని నరేంద్రుడి ఆశయాలను నెరవేర్చేందుకు బిజెపి నాయకులు అంకితభావంతో పనిచేయాలన్నారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఇన్చార్జిలను నియమించినట్లు వారు తెలిపారు.

సభ్యత్వ నమోదు మండల కన్వీనర్ గా మోరే వేణుగోపాల్ రెడ్డి, మండల కో కన్వీనర్ లుగా బండారి శ్రీనివాస్, పెండ్లి మల్లారెడ్డిలను నియమించారు. అదేవిధంగా 5 గ్రామాలకు ఒక్కరి చొప్పున ఇన్చార్జీలను నియమించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ రాష్ట్ర కమిటీ సభ్యులు జమలాపురం సాంబశివరావు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, నాయకులు వేముల రాజయ్య గౌడ్, కుమ్మరి సారయ్య, బండారి రవీందర్, రత్న శైలేందర్, పులి వెంకట్ రెడ్డి, రాస బిక్షపతి, తెప్ప రాజు, బోయిని తిరుపతి, సామల తిరుపతిరెడ్డి, చిలుకమారి రాజేంద్రప్రసాద్, పులి కోమల్ రెడ్డి, జమలాపురం రాజు, తుమ్మ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాజంపూడి యర్న గూడెం వైపు ప్రయాణించే వాహనదారులకు గోతులనుండి ఉపశమనం

**అక్షర విజేత, దేవరపల్లి,** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం చిరకాలంగా త్యాజంపూడి నుండి యర్నగూడెం వెళ్ళే రాదారి చిద్రమై పాలకుల పాపాలో ప్రజల శాపాలో కానీ పలువురు నిరంతరం ప్రమాదాల బారినపడటం క్షతగాత్రులు కావడం కొందరు ప్రాణాలు కోల్పోవడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. సమస్య గూర్చి అప్పటి ప్రభుత్వం పట్టించుకొనక పోవడంతో సమాజ హితులు పిన్నమనేని కేశవరావు గత కొన్ని సంవత్సరాలుగా లక్షలాది రూపాయలు వెచ్చించి గోతులను పూడ్చే మహత్కార్యం చేపట్టారు శశి మరియు జోసఫ్ స్కూల్ యాజమాన్యం తదితరులు తమవంతుగా సహకరించారు.త్యాజంపూడి నుండి పొంగుటూరు వరకూ రోడ్ మరమ్మత్తులు నిర్మాణం చేయాలని గతంలో తెదేపా జనసేన మరియు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో ఉద్యమాలు నిరసనలు పాదయాత్రలు చేసారు మీడియా ఈసమస్యపై వెలుగెత్తి చాటింది .సమస్య పరిష్కార దిశగా ప్రభుత్వం గోతులను పూడ్చి రాదారి సుగమనం చేసేందుకు పనులు ప్రారంభించడంతో వాహనదారులు ప్రయాణీకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



పూర్తి స్థాయిలో త్యాజంపూడి పొంగుటూరు రోడ్ నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బీజేపీ ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చి అధిక ధరలు పెంచడం ద్వారా సామాన్యులు ఇబ్బంది పడుతున్నారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్ అన్నారు. చెన్నూర్ లో అయన మాట్లాడుతూ నోట్ల మార్పిడి , కరోనా అనంతరం దేశంలో పేద ప్రజలు, చిరు వ్యాపారులు ఒకవైపు పెరిగిన ధరల వలన విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలు లేక బాధపడుతుంటే మరోవైపు కార్పొరేట్ శక్తుల బ్యాంకు రుణాల్ని మాఫీ చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమయింది అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలతో పాటు మేనిఫెస్టోలో ఉన్న హామీలు అమలుపరచాలని, రైతు రుణమాఫీలో ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన వారికి మాఫీ చేయాలని కోరారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే ప్రతి పల్లెను సందర్శించి మలేరియా, డెంగ్యూ లాంటి రోగాలతో బాధపడుతున్న ప్రజల్ని ఆదుకోవాలని తెలిపారు. ఇలాంటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మిట్టపల్లి పౌల్, మండల కార్యదర్శి నెన్నల సమ్మయ్య , అందె పురుషోత్తం బడికెల మధునయ్య, ఏదుల శంకర్, సిరికొండ రాయమల్లు, దేవర బోయిన చిన్న శంకర్, అంద మహేష్, పూసల అంజన్న సాజిత్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చివరకు న్యాయమే గెలుస్తుంది

**– వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ “వడ్ల నందు”**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చివరకు న్యాయమే గెలుస్తుందని వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు అన్నారు. 2016 లో వివేక వాణి విద్యాలయం కి సంబంధించిన పాఠశాల ఆటోలో నుండి జారిపడి నర్సాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి మరణించగా విద్యార్థి కుటుంబానికి మద్దతుగా నిలిచిన నాయకులపై ఆనాడు పోలీసులు అక్రమంగా పెట్టిన కేసును గురువారం కొట్టివేశారని అన్నారు.

విద్యార్థి కుటుంబానికి అండగా నిలిచినందుకు పోలీసులు అక్రమంగా పెట్టిన కేసు ఎనిమిదేళ్ల తర్వాత వికారాబాద్ జిల్లా కోర్టులో కేసు కొట్టివేస్తూ న్యాయమైన తీర్పు ఇచ్చారని అన్నారు.కోర్టు న్యాయమైన తీర్పు పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్ని రోజులైనా చివరకు న్యాయం గెలుస్తుందన్నారు.ఉద్యమ నాయకులు వడ్ల నందు, ఆర్ మహిపాల్, ప్రకాష్, యాదగిరి, హరేందర్, బందయ్య తదితరులు ఉన్నారు.



# యూడైస్ ప్లస్ లో వివరాలు పక్కగా నమోదు చేయాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** జిల్లాలోని మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, సిసిఓలు మరియు సిఆర్పి లకు, కొండాపూర్ లోని సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో యూ డైస్ ప్లస్ పోర్టల్లో వివరాల నమోదుపై జరిగిన ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి. హాజరై,యుడైస్ పోర్టల్లో పాఠశాల వివరాలు,సౌకర్యాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మొదలగు అన్ని వివరాలు సెప్టెంబర్ 15 వ తేదీ లోపు పక్కగా నమోదు చేయాలని తెలియజేశారు.

అన్నీ పాఠశాలల ప్రగతికి యూడైస్ ప్లస్ లోని వివరాలు ఆధారమని, షెడ్యూల్ ప్రకారం వాటిని జాగ్రత్తగా, ఖచ్చితమైన, సరైన వివరాలను నమోదు చేయాలని సూచించారు.యూ డైస్ ప్లస్ పోర్టల్ నుండి పాఠశాలల డిసిఎఫ్ (డేటా క్యాప్చర్ ఫార్మాట్) లను డౌన్లోడ్ చేసుకొని, వివరాలను సరిచూసుకొని,ఏవైనా మార్పులు ఉంటే సరిచేసి,సరి చేసిన డీసిఎఫ్ లను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయునికి అందించాలని, వారు తమ పరిధిలోని అన్ని పాఠశాలల డిసిఎఫ్ వివరాలను, సరిచూసి, సంతకం చేసి,మండల విద్యాధికారి గారి కి అందించాలన్నారు.అలాగే మండల విద్యాధికారి తమ మండల పరిధిలోని అన్ని పాఠశాలలనుండి 25% పాఠశాలలను ఎంపిక చేసుకొని.ఆ పాఠశాలల నమోదు వివరాలు సరి చూసి, సంతకం చేసి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందించాలన్నారు.యూడైస్ ప్లస్ లోని వివరాల ఆధారంగానే పాఠశాల యొక్క అన్ని అభివృద్ధి కార్యక్రమాలు,అన్ని వసతులు- సౌకర్యాలు,విద్యార్థులకు ప్రోత్సాహకాలు లభిస్తాయని ఆయన తెలిపారు.కావున పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల వివరాలు, సౌకర్యాల వివరాలు,విద్యార్థుల వివరాలు మరియు ఉపాధ్యాయుల వివరాలను సరైన విధంగా, ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు అందరూ ప్రతిరోజు విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ మరియు ఎండిఎం అటెండెన్స్ తదితర వివరాలను ఉదయం 12 గం ల లోపు నమోదు చేయాలని సూచించారు.ఒకరోజు శిక్షణలో భాగంగా యూడైస్ ప్లస్ పోర్టల్లో పాఠశాలల వివరాలు, వసతుల వివరాలు, విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల వివరాలు ఎలా నమోదు చేయాలి,ఎలా సవరించాలి అని తెలియజేస్తారని ఆయన తెలిపారు.చెప్పే వివరాలను, అంశాలను శ్రద్ధగా విని,సరైన వివరాలను అన్ని పాఠశాలలు సెప్టెంబర్ 15 లోపు నమోదు చేసి, పోర్టల్ లో అప్లోడ్ చేసి, జిల్లా విద్యాశాఖ కార్యాలయంనకు అందు నట్లు చూడాలని సూచించారు.జిల్లా విద్యాశాఖ నుండి రోజు వచ్చే ఆదేశాలను,అడిగిన వివరాలను నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. మండల విద్యాధికారులు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, తమ పరిధిలోని పాఠశాలలను ప్రార్థన సమయానికి వెళ్లి తనిఖీ చేయాలని,విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలు మరియు పాఠశాలలోని విద్యార్థుల ప్రగతిని అంచనా వేసి నివేదికలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో పరీక్షల సహాయ కమిషనర్ పద్మ. మాట్లాడుతూ, విద్యార్థుల వివరాలను సరిగా నమోదు చేస్తేనే,విద్యార్థులకు అందించే సౌకర్యాలు అందుతాయని తెలిపారు. అదేవిధంగా 10వ తరగతి విద్యార్థుల వివరాలు కూడా యూడైస్ ప్లస్ నుంచి తీసుకోవడం జరుగుతుందని, కావున విద్యార్థులకు సంబంధించి సరైన వివరాలను నమోదు చేసి, అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను పదవ తరగతిలో పాఠశాల నుండి తొలగించరాదని, ఆర్ టి ఐ. చట్టం ప్రకారం వారిని చేర్చు కొని, పాఠశాలలో పదవ తరగతి వరకు కొనసాగించి, వారి భవిష్యత్ నకు బాటలు వేయాలని సూచించారు.

తరువాత యూడైస్ పోర్టల్లో డీ సీ ఎఫ్ లోని వివరాలు, నమోదు, సవరణలు మొదల అంశాల గురించి జిల్లా ప్లానింగ్ సమన్వయకర్త రాజేశ్వర్.మరియు ఏ ఏ వివరాలు, ఎలా నమోదు చేయాలి, ఎలా సవరించాలి మొదల అంశాలు ఏపీఓ హరీష్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విలీన విద్య సమన్వయకర్త ఎన్. ప్రవీణ్ కుమార్, ఏ ఎస్ సి లింబాద్రి, మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, డి యస్ ఓ వినోద్ కుమార్, టి పి లింగన్న, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సిసిఓలు మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం





**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలో గురువారం రోజున ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిజాంసాగర్ లో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ ను నిర్వహించి నిర్వహించడం జరిగింది. గౌరవ వందనాన్ని ప్రధానోపాధ్యాయులు నందల రామచందర్ స్వీకరించారు .ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు నందల రామచందర్ మాట్లాడుతూ భారత దేశ గొప్ప ఆటగాడు ధ్యాంచంద్ యొక్క జయంతిని జాతీయ క్రీడా దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని చిన్నతనంలో ధ్యాన్ చంద్ చిన్నతనంలో భారత సైన్యంలో చేరాడు. అక్కడ శిక్షకుడు పంకజ్ గుప్తా యొక్క శిక్షణలో రాటుదేలి, అనతి కాలంలోనే భారతదేశ హాకీ జట్టు సభ్యునిగా కెప్టెన్ గా ఎంపిక అయ్యాడు .అతడు సభ్యునిగా ఉన్నప్పుడు భారతదేశం ఒలంపిక్ లో ఆరు బంగారు పథకాలను గెలుచుకుంది. అందులో మూడు బంగారు పథకాలు ధ్యాన్చంద్ కెప్టెన్ గా ఉన్నప్పుడు గెలుచుకున్నవే. అందుకే అతని జయంతిని జాతీయ క్రీడా దినోత్సవం గా జరుపుకుంటున్నామని విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు రామచందర్ ప్రసంగించడం జరిగింది .

పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి నైపుణ్యాన్ని సంపాదించి మీరు, పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరడం జరిగింది.

రెండు రోజుల నుంచి జరిగిన ఆట పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పిడి వెంకట్ సార్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశం, రక్షణ కాంత్ ,షాదుల్లా సార్ రాజేందర్, సంఘమిత్ర శైలజ, విజయ్ సార్, సిఆర్పిలు శ్రీధర్ నర్సింలు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.




**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.** గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గణేష్ ఉత్సవాల నిర్వహణ పై ఆమె జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల జిల్లా అధికారులతో శాంతి సమావేశం (పీస్ కమిటీ) నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్మల్, బైంసా, ఖానాపూర్ పట్టణాలలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గణేష్ మండపం వద్ద విద్యుత్, జనరేటర్ సౌకర్యం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా రహదారులకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. రహదారుల వెంబడి, మండపాల వద్ద ఎలాంటి విద్యుత్ లూజ్ వైర్లు, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్మల్ పట్టణంలో బంగల్ పేట్ చెరువు వద్ద, అలాగే బైంసా పట్టణం లో గడ్డం వాగు ప్రాజెక్టు వద్ద బార్కెట్లు, క్రేన్లు, అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించి నిర్మల్ జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేలా మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో వినాయక ఉత్సవాలను ఘనంగా, శాంతియుతంగా జరుపుకునేలా పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రతి గణేష్ మండపం వద్ద సీసీ కెమెరాలతో పాటు నిరంతరం పోలీస్ బందోబస్తు, వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికశబ్దం వచ్చే డీజేలకు అనుమతి లేదని ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బెల్ట్ షాపులను మూసివేసేలా పోలీసు ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శోభాయాత్ర సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మొబైల్ టాయిలెట్స్, అంబులెన్స్, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకునేలా హిందూ, ముస్లిం సోదరులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో బైంసా ఏ ఎస్పీ అవినాష్ కుమార్, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవోలు కోమల్ రెడ్డి, రత్న కళ్యాణి, డీఎస్పీ గంగారెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీనివాస్, నిర్మల్ బైంసా ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు రాజు, రాజేష్ కుమార్, మనోహర్, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకై చర్యలు తీసుకోవాలి



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** జిల్లాలో విస్తరిస్తున్న విషజ్వరాలు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికున్‌గున్యా వ్యాధుల నివారణపై అవసరమైన చర్యలను తీసుకోవాలని అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లి సాగర్ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారిని కోరారు. గురువారం బెల్లంపల్లిలో అయన మాట్లాడుతూ అవసరమైన డాక్టర్ లను అందుబాటులో ఉంచాలని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రయివేట్ ఆసుపత్రులకు వస్తున్న రోగుల నుండి ఇస్తానుసారంగా ఫీజులు వాసులు చేస్తున్నారని వీటిపై నియంత్రణ పెట్టాలని కోరారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికున్‌గున్యాతో పాటు విషజ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయనీ అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో కుటుంబాలకు కుటుంబాలే మంచాన పడుతున్నాయని, ముఖ్యంగా గ్రామపంచాయితీల్లో పారిశుద్ధ్యం లోపించడం వల్ల పరిస్తితి ఇంకా తీవ్రంగా మారింది. గత 10 రోజుల నుండి పరిస్థితి ఆందోళనకరంగా మారుతున్నది. ప్రతి సంవత్సరం సీజనల్ వ్యాధులపై తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవడం తప్ప, శాశ్వత పరిష్కారం చూపడం లేదనీ అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నమోదైన కేసుల సంఖ్య కంటే వాస్తవంగా చాలా ఎక్కువగా వున్నాయి. డెంగ్యూ, విషజ్వరాల వల్ల అక్కడక్కడా మరణాలు సంభవిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయినీ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైనన్ని మందులు, బెడ్లు, డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, వైద్య పరికరాలు లేవు. మంచిర్యాల్, బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లోనూ హాస్పటల్స్ రోగులతో నిండిపోతున్నాయి. చాలా చోట్ల ప్లేట్‌లెట్స్‌ను నిర్ణయించే పరికరాలు అందుబాటులో లేవు. దీంతో పేద, మధ్య తరగతి రోగులు ప్రయివేటు హాస్పటల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. అవసరంలేని వైద్య పరీక్షలు, బెడ్‌ఛార్జీలు, ఇతర ఛార్జీల పేరుతో రోగులను దోపిడీకి గురిచేస్తున్నారు. ఇలాంటి ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ప్రజారోగ్యం క్షీణిస్తున్న ప్రస్తుత తరుణంలో తక్షణమే అన్ని గ్రామాలల్లో, ప్రాంతాలు, మొబైల్ టీమ్‌ల ద్వారా వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సహాయం అందించాలనీ కోరారు. అవసరమైతే సంచార వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించాలనీ డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో దోమతెరలను పంపిణీ చేయాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలుకుని జిల్లా సెంటర్ల వరకు ప్లేట్‌లెట్స్ కౌంట్ మిషన్స్‌తో పాటు, హెల్త్ చెకప్, ఇతర వైద్య పరీక్షల పరికరాలు, మందులు, డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్‌తో పాటు, ఇతర స్టాఫ్‌ను సమకూర్చాలి. వీటితో పాటు, ఎమర్జెన్సీ పరికరాలను అందుబాటులో ఉంచాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తరుపున ప్రభుత్వాన్ని కోరారు.

# గుండెపోటుతో అంగన్వాడి టీచర్ మృతి పలువురు సంతాపం

**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గందేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో అంగన్వాడి టీచర్గా పని చేస్తున్న. ఝాన్సీ(59) గురువారం ఉదయం గుండెపోటు గురయ్యారు. వెంటనే రాజమహేంద్రవరం ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.దేవరపల్లి అంగన్వాడీ కేంద్రంలో టీచర్ గా ఝాన్సీ విధులు నిర్వహిస్తున్నారు వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. పెద్ద కుమారుడు బొంత భరత్ బాబు ఎర్నగూడెం గ్రామ సర్పంచిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.భర్త చంద్రరావు మాజీ సైనికోద్యోగులు ఝాన్సీ మృతికి యర్నగూడెం గ్రామ ప్రజలు, తోటి అంగనవాడి సిబ్బంది సంతాపాన్ని తెలియజేశారు.



# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**అక్షర్ విజేత, నల్లజర్ల** గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలంలోని దూబచర్ల గ్రామం లో యంద్రపాటి నాగేశ్వరరావు కుమారుడు వివాహానికి హాజరైన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు తదితర దేశం నాయకులు

# ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర,బాలికల వసతి గృహాల పరిశీలన



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర మరియు బాలికల వసతి గృహాలను బిచ్కుంద మండల ప్రత్యేక అధికారి చందర్ నాయక్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. నిత్యవసర సరుకులు, కూరగాయలు తాజాగా ఉండేలా చూడాలని వార్డెన్ లకు సూచించారు. అనంతరం పుల్కల్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపాలకృష్ణ, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,వార్డెన్ సంధ్య, తదితరులు పాల్గొన్నారు

# బిలాల్ హార్డ్వేర్,పెయింట్స్ నూతన షోరూంను ప్రారంభించిన ఎంపీ సురేష్ శెట్కార్



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని రాజుల్లా చౌరస్తా వద్ద బిలాల్ హార్డ్వేర్, పెయింట్స్ నూతన షోరూంను జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ ప్రారంభించారు. అనంతరం ఆయనను షోరూం యజమాని షేక్ అన్వర్ సేట్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకులు పాషా సెట్, అధ్యక్షులు దెర్పల్ గంగాధర్, పీసీసీ డెలిగేట్ విట్టల్ రెడ్డి, యువ నాయకులు శెట్కార్ సాహిల్ సేట్, కిసాన్ సెల్ అధ్యక్షులు సాయిని అశోక్, సిద్ధప్ప పటేల్, షేక్ బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# సంతాప సభలో పాల్గొన్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





**అక్షర విజేత, తాళ్లపూడి** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంతాళ్లపూడి మండలం. తిరుగుడుమెట్ట గ్రామంలో టీడీపీ నాయకులు ఇల్లూరి బాబ్జి ఇటీవల మృతి చెందారు. గురువారం తిరుగుడు మెట్ట గ్రామంలో సంతాప సభను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న . కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు . ఈ సందర్భంగా ఆయన ఇల్లూరు బాబ్జి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎద్రు వెంకటేశ్వరరావు , పాలకూర్తి సుబ్బారావు నాయుడు హనుమంతరావు , ఏసులంక తాతారావు , ఎల్లిన కాశీ అన్నమరెడ్డి సత్తిబాబు , అల్లూరి రాంబాబు , అన్నమరెడ్డి రమణ , నున్న సోమశేఖరం , అన్నమరెడ్డి సోమరాజు, తదితర ఎన్ డి ఏ నాయకులు పాల్గొన్నారు.

# మానసిక పరివర్తనకు ధ్యానమే ఏకైక మార్గం

-సామాజిక బాధ్యతలో పని చేసేవారిని ప్రోత్సహించడం బాధ్యత.

-అశాంతి నిర్మూలనకు శాంతి మార్గమే ప్రధానం.

-కన్హా శాంతివనాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ప్రపంచ శాంతి కోసం ఏ స్థాయిలో ఉన్న మనం అంతా భాగస్వాములం కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.గురువారం రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం నందిగామ మండలం చేగూరులోని కన్హా శాంతి వనములో వెల్నెస్ సెంటర్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ,,,ప్రపంచంలో నెలకొన్న అశాంతి నిర్మూలనకు శాంతి మార్గమే ప్రధానమని,అందుకు మానసిక పరివర్తన చెందాలని మానసిక పరివర్తనకు ధ్యానమే ఏకైక మార్గం,పరిష్కారమన్నారు. ధ్యానం పై దృష్టి పెట్టి నిర్మించిన కన్హా శాంతి వనం ఈ ప్రాంత ప్రజలకు ఒక వరమని తెలిపారు.ఏ సమస్యలు ఉన్న వారైనా కన్హా శాంతి వనంలో ధ్యానం చేసుకునేందుకు కావలసిన అన్ని రకాల వసతులు ఉన్నాయని, ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే శంకర్ కోరిక మేరకు శాంతి వనాన్ని సందర్శించానని తెలిపారు. ధ్యానం కోసం ఎంతో ఖర్చు చేసి సుధీర్ఘ ప్రాంతాలకు వెళ్తారని,తక్కువ ఖర్చుతో ఇక్కడే ధ్యానం చేసుకునేందుకు శాంతి వనంలో ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు.కులం,మతం ప్రాంతంతో తేడా లేకుండా,నిరుపేదలు కూడా ఉచితంగా ధ్యానం చేసుకునేందుకు ఒక డార్మెటరీ నిర్మించడం అభినందనీయమన్నారు.వ్యవసాయాన్ని శాస్త్రీయంగా ఎలా నిర్వహించాలనే విషయం పై శిక్షణ ఇస్తున్నారని, అనేక రకాల మెడిసినల్ ప్లాంట్లను ఇక్కడ సాగు చేస్తున్నారని తెలిపారు.వాతావరణాన్ని నియంత్రిస్తూ ఏ పంట అయినా ఎలా పండించాలో ఇక్కడ అనుభవంలో తెలుసుకోవచ్చని సూచించారు.యువతను ప్రోత్సహించేందుకు క్రికెట్ స్టేడియంను నిర్మించారు, పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులకు స్కిల్స్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని వీరు నిర్వహిస్తున్నారని తెలిపారు.సామాజిక బాధ్యతలో భాగంగా పని చేసే వారిని ప్రోత్సహించడం బాధ్యతగా భావించి శాంతి వనాన్ని సందర్శించానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, హెల్త్ సెంటర్ గ్లోబల్ గైడ్ దేవర్డ్ దార్జి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# తెలుగు భాష దినోత్సవం క్రీడా దినోత్సవం



**గోపాలపురం మండలం అక్షర విజేత,** తెలుగు భాష దినోత్సవాన్ని, క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గోపాలపురం మండలం చిట్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌరవం శ్రీపాద లక్ష్మీ నరసింహస్వామి మాట్లాడుతూ గిడుగు రామమూర్తి గారి జయంతిని తెలుగు భాష దినోత్సవం గా జరుపుకుంటున్నామని, తెలుగు అనే పదంలో నే మాతుర్యం ఉందని తేనెలోలుకు భాష మన తెలుగు భాష అని అమృతనం నిండిన కమ్మనైన భాష మన తెలుగు భాష అని అన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స , అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలో కూడా మంచి ప్రావీణ్యతను పెంపొందించుకోవాలని, విద్యార్థులు శరీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించాలని అన్నారు. క్రీడలు ఆడితే వ్యాధులు దూరం అవుతాయని, ప్రతి విద్యార్థి క్రీడల్లో ఆసక్తి చూపి మంచి ఆరోగ్యం వంతంగా జీవించాలని సూచించారు. వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తానన్నారు. విద్యార్థులచే వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె చంద్రశేఖర్, తెలుగు ఉపాధ్యాయులు ఉన్న రమేష్, బేతాళ పద్మ, రాఘవ కుమార్, సీఆర్పీ కొయ్య నాగరాజు తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర,బాలికల వసతి గృహాల పరిశీలన



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర మరియు బాలికల వసతి గృహాలను బిచ్కుంద మండల ప్రత్యేక అధికారి చందర్ నాయక్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. నిత్యవసర సరుకులు, కూరగాయలు తాజాగా ఉండేలా చూడాలని వార్డెన్ లకు సూచించారు. అనంతరం పుల్కల్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపాలకృష్ణ, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,వార్డెన్ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని

-తొర్రూర్ డిఎస్పి సురేష్ బాబు



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ పోలీస్ స్టేషన్ లో శాంతి కమిటీ సమావేశంలో తొర్రూర్ డిఎస్పి మాట్లాడుతూ గురువారం మరిపెడ మున్సిపాలిటీ వివిధ గ్రామల ప్రజలకు గణేష్ ని ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని డిఎస్పి సురేష్ బాబు అన్నారు. మండలంలో గ్రామాల ప్రజలు కులమతాలకు అతీతంగా పండగలు జరుపుకోవాలని వినాయకుని విగ్రహ ప్రతిష్ట లకు అనుమతి తీసుకోవాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మైక్ సిస్టం శబ్ద కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇతరులు మనోభావాలు దెబ్బతినే విధంగా సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజ్ కుమార్ గౌడ్ ఎస్సై సతీష్ గౌడ్ సీరోల్ ఎస్ఐ చిన్న గూడూరు ఎస్సై ఝాన్సీ మరిపెడ మున్సిపాలిటీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**అక్షరవిజేత,రఘునాథపల్లి :** జాతీయ క్రీడా దినోత్సవన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై కుమార్ గౌడ్ క్రీడాకారులు, క్రీడాభిమానులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని 'జాతీయ క్రీడా దినోత్సవం'గా జరుపుకోవడం గర్వకారణమన్నారు. "నా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం నా కర్తవ్యం" అన్న ధ్యాన్ చంద్ మాటల స్ఫూర్తితో తెలంగాణ ప్రజాప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, మినుముల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, బండి కుమార్ గౌడ్, నూనె ముంతలా యాక స్వామి గౌడ్, తాటికొండ వెంకటేష్ యాదవ్,మరకాల మహేందర్, రెడ్డి,ముప్పిడి సాంబ ముదిరాజ్, కోళ్ల రాజు, జేరిపోతుల మహేందర్, రంగు రాజు,యాకూబ్, దుబ్బాక సతీష్,డాక్టర్ లక్ష్మణ్, చింతకింది శ్రీహరి, మల్కాపురం శ్రీకాంత్ గౌడ్,కాదు నూరి మధుసూదన్,గుండ నవీన్, కుమార్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ లలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న గజ దొంగల ముఠాని అరెస్ట్ చేసిన నిర్మల్ పోలీసులు




**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** నిర్మల్ లో గత కొన్ని రోజులుగా వరుస దొంగతనాలకు పాల్పడిన దొంగలను అరెస్టు చేసినట్టు నిర్మల్ డిఎస్పి గంగారెడ్డి తెలిపారు. నిర్మల్ డీఎస్పీ మాట్లాడుతూ సంచాలనాత్మకంగా దొంగతనము అయిన నిర్మల్ లో సోఫీ నగర్ లోని సాయి వైష్ణవి బార్ అండ్ రెస్టారెంట్లో దొంగతనానికి పాల్పడిన నలుగురు దొంగలను అరెస్టు చేసినట్టు నిర్మల్ డిఎస్పి గంగారెడ్డి తెలిపారు.స్థానిక వైయస్సార్ కాలనీలి చెందిన రాపెన్వాడ్ రఘు. ఉత్తం పాండురంగ పవర్.మక్కల శ్రీను.జాదవ్ దిలీప్.మరియు రాపని సోనీ.అనే మిత్రులు రోజు సాయంత్రం వారి పనుల అనంతరం కలిసి మద్యం తాగేవారు.రోజు వారి కూలి పని చేసే వీళ్ళు కూలి పని వల్ల వచ్చే డబ్బులు వారు మద్యం త్రాగుటకు, జల్సాలకు మరియు వారి కుటుంబ పోషణకు సరిపోకపోవడం వలన జల్సాలకు డబ్బులు మరియు మద్యం కావాలంటే వైన్స్ షాపుల్లో దొంగతనం చేయాలనీ నిశ్చయించుకున్నారు.మొదటగా పథకం ప్రకారం స్థానిక మయూరి హొటల్ వద్ద గల శ్రీ వెంకటేశ్వర వైన్స్ మరియు ఖానాపూర్ రోడ్ లోని సిరి వైన్స్ లో దొంగతనం చేసారు.అదే ప్రకారంగా మంగళవారం అర్ధరాత్రి సోఫీ నగర్లోని సాయి వైష్ణవి బార్ అండ్ రెస్టారెంట్ లో దొంగతనానికి వెళ్లి రెస్టారెంట్ లో ఉన్న కెమెరాలు దానికి సంబందించిన టివి ని పగులగొట్టి,తలుపు మరియు షట్టర్ తాళాలు కూడా రాడ్లతో పగులగొట్టి కౌంటర్ లో ఉన్న రూ:ల 40000/ నగదు,ఒక కంప్యూటర్ మరియు కొన్ని మద్యం బాటిళ్ళు దొంగలించరాన్నరు. మరుసాటి రోజు కేసు నమోదు చేసిన నిర్మల్ పట్టణ పోలీసులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని సిసిఎస్ పోలీసుల సహకారంతో కేవలం 24 గంటల్లోనే దొంగతనం చేసిన %ూ%1. రాపెన్వాడ్ రఘు %ూ%2. ఉత్తం, %ూ%3. మక్కల శ్రీను, %ూ%4. జాదవ్ దిలీప్ లను ఎంతో కస్టపడి చాచక్యంగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు వారిని పట్టుకుని వారిని విచారించగా వారు చేసిన దొంగతనాన్ని ఒప్పుకున్నా రాన్నరు.

జల్సాలకి అలవాటు పడి దొంగ తనం చేసిన డబ్బులుని జల్సాలకి ఖర్చుచేసివారు.మిగిలిన సొత్తుని పోలీసు వారు వారి వద్ద నుండి రెండువేల రూపాయలు స్వాధీనపరచుకొని వారిని రిమాండ్ చేశామన్నారు. నిందితులలో రాపని సోనీ పరారిలో ఉన్నదని తెలిపారు.

ఈ సందర్భంగా నిర్మల్ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ తమ తమ వ్యాపార సముదాయాలు మరియు నివాసాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వాటి వల్ల నేరాలను అదుపులో చేయవచ్చని కోరారు.దొంగలు నిర్మల్ లో దొంగతనం చేయాలంటే బయపడే విదంగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో పెట్రోలింగ్ వ్యవహరిస్తారనీ బలోపేతం చేయటం జరిగింది జిల్లా పోలీస్ సిబ్బంది రాత్రి పగలు అలర్ట్ గా ఉన్నారనీ అన్నారు. దీనికి గత వారం రోజుల్లో పట్టుకున్న దొంగలే ఉదాహరణ అన్నారు.

24 గంటల్లోనే ఈ దొంగతనం ఛేదించి దొంగని పట్టు కోవటంలో చాక చక్యంగా వ్యవహరించిన నిర్మల్ పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్. ఎస్ఐ. లు సాయి కృష్ణ , ఏం.రవి,రమేష్ నేతృత్వంలో సౌకత్ హెడ్ కానిస్టేబుల్, కానిస్తాబుల్ తిరుపతి,గణేష్ మరియు హెూమ్ గార్డ్ సతీష్ లను జిల్లా ఎస్పీ డా.జి జానకి షర్మిలా అభినందించారు.

# వేద స్కూల్లో మాతృభాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవాలు.





**అక్షర విజేత చిలకలూరిపేట** స్థానిక చిలకలూరిపేట వేద స్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవం మరియు మాతృభాషా దినోత్సవములు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా వందేమాతరంతో సభ ప్రారంభించి" మా తెలుగు తల్లికి మల్లెపూదండ" అనే దేశభక్తి గేయంతో శతక పద్యాల ఆలాపనతో, ఉపన్యాసాలతో మనోహరంగా సభా కార్యక్రమం జరిగింది. అలాగే జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా క్రీడాజ్యోతిని వెలిగించి విద్యార్థులలో క్రీడల ఉత్సాహాన్ని కలిగించారు. తదుపరి విద్యార్థులకు వివిధ రకాల ఆటలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీగిరి పెర్సీ స్వరూప , హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జీవిత విశేషాలను గుర్తుకు చేస్తూ వారి పట్టుదల ఆత్మవిశ్వాసమే హాకీలో విశ్వవిజేతగా నిలిచినందున హాకి జాతీయ క్రీడగా గుర్తించబడినది అని తెలియజేశారు. అలాగే అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్యదీప్తి విద్యార్థులందరి మాతృభాష జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ పనిలోనైనా నైపుణ్యం సాధించాలంటే అది మాతృభాషలోనే సాధ్యమవుతుంది. ఇంట గెలిచి రచ్చ గెలవాలని సామెత మనకందరికీ తెలుసు. మాతృభాష తల్లిపాల వంటిది, పరభాష దాదిపాల వంటిది. వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పుట్టినరోజున మాతృభాష దినోత్సవంగా జరుపుకుంటారు. మాతృభాష ఇతర భాషలతో అన్వయం చేసుకొని వాటిని అవగాహన చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఒక వారిదిగా ఉపయోగించుకుంటే అత్యున్నతులుగా ఎదగగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్, తెలుగు హెచ్.ఓ డి వి. పార్థసారధి , పాఠశాల ఇన్చార్జ్ టీనా, శ్రీలక్ష్మి వ్యాయామ ఉపాధ్యాయులు పి. మనోహర్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాష దినోత్సవం




**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో తెలుగు భాషా దినోత్సవం తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.అశోక్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషకు చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థిని, విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ జయంతి-జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించడానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు.కళాశాలలో విశాలమైన క్రీడా ప్రాంగణం,క్రీడా పరికరాలను ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు



**అక్షర విజేత మరిపెడ:-** క్రీడారంగంలో ధ్యాన్ చంద్ ఒక ధ్రువతార అని ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన జన్మదిన వేడుకలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాం పురం లో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మేజర్ ధ్యాన్ చంద్ ఒక భారతీయ ఫీల్డ్ హాకీ ఆటగాడిగా ప్రపంచ చరిత్రలో కీర్తింపబడినాడని అన్నారు.అతను 1928, 1932 1936లో, ఫీల్డ్ హాకీలో భారతదేశం ఆధిపత్యం చెలాయించిన కాలంలో, మూడు ఒలింపిక్ బంగారు పతకాలను సంపాదించడంతో పాటు,తన అసాధారణ బాల్ నియంత్రణ గోల్-స్కోరింగ్ విన్యాసాలకు ప్రసిద్ధి చెందాడని 1928 - 1964 వరకు ఎనిమిది ఒలింపిక్స్లో ఏడింటిలో భారతదేశం ఫీల్డ్ హాకీ ఈవెంట్ను గెలుచుకోవడంతో అతని ప్రభావం ఈ విజయాలలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. క్రీడారంగంలో ఆయన చేసిన విశేష సేవలకు గాను

అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్షిప్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఏటా ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగిలాల్,లింగాల మహేష్ గౌడ్,వెంకటేశ్వరరావు,సందీప్, ఆదిలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పులి మామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరిక!!



**అక్షర విజేత ,శివంపేట.** మండల కేంద్రమైన శివంపేట కు చెందిన మత్స్య కార్మిక సంఘం సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సాపూర్ లోని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి నవీన్ గుప్తా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు .

ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పార్టీకి ఎప్పుడు అండగా ఉండాలని అన్నారు .

మత్స్య కార్మిక సంఘం బి ఆర్ఎస్ నాయకులు కోడలి నాగేష్ ,కాముని కిషన్ , గంగారం , జీడిపల్లి రాజు ,ఎంపటి కృష్ణ , పూస నాగరాజు , కరెబాల్ సత్తయ్య, కిషన్ , నరసింగరావు , ముద్దగాళ్ల సంజీవ్ , తదితరులు చేరినారు .

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి , లక్ష్మీ రవీందర్ రెడ్డి , వారాల గణేష్ , ప్రభు లింగం గౌడ్ , అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తి ని పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన బెల్లంపల్లి టూ గురువారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, టూ టౌన్ ఎస్ఐ మహేందర్ లు తెలిపిన వివరాల ప్రకారం నమ్మ దగిన సమాచారం మేరకు బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ముందు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న పట్టణంలోని ఇంక్లైన్ బస్తీకి చెందిన నాగమల్ల దత్తాత్రేయ అనే వ్యక్తిని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద నుండి 116 గ్రాముల గంజాయిని స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. పంచనామా నిర్వహించిన అనంతరం నిందితుడిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృభాష దినోత్సవం





**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరపల్లి నందు గురువారం మాతృభాష దినోత్సవం, జాతీయ క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. మాతృభాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, పద్యాలపోటి, అన్య భాషాపదాలు లేకుండా తెలుగులో మాట్లాడటం వంటి కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులకు వివిధ క్రీడలు నిర్వహించి బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ , తెలుగు ఉపాధ్యాయులు వేముల రాజు, లక్ష్మి, పిడీ నాగ రాజు, వరలక్ష్మి , వైష్ణవ దేవి, ఎన్ వి. వి కుమారి శ్యామ్ , రామారావు , వెంకటరావు ,లక్ష్మి నారాయణ , మణికంఠ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లజర్ల లోవిశ్వహిందూ పరిషత్ షష్ట్యాబ్ది ఉత్సవాలు



**అక్షర విజేత, నల్లజర్ల** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం లో గురువారం విశ్వహిందూ పరిషత్ ఏర్పాటై 60 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా నల్లజర్ల శ్రీ సోమలమ్మ తల్లి ఆలయం వద్ద కొవ్వూరు జిల్లా కార్యదర్శి ముత్యాల గంగాధర్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమాని ముఖ్య అతిథులుగా విశ్వహిందూ పరిషత్ ఉత్తరాంధ్ర ప్రాంత ఉపాధ్యక్షులు వేణుగోపాల రాజు పేరవరం గీతాశ్రమం పీఠాధిపతి శ్రీ సత్యానందగిరి స్వామీజీ, అనంతపల్లి శ్రీ స్వర్ణదుర్గాశ్రమం నిర్వాహకులు రాజగోపాల్ విచ్చేశారు. ఈ సమావేశంలో మండల పరిషత్తు మహిళా ప్రముఖులుగా జగన్నాథపురం గ్రామం మైనం పద్మజ, మండల దుర్గావాహిని అనంతపల్లి గ్రామం శెట్టిపల్లి గణేశ్వరిలను నియమించారు అలాగే మన మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీలు నియమించాలని, గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని శ్రీ సత్యానంద్ స్వామీజీ పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కందుల రవి, ఆలపాటి ధనలక్ష్మి, వెల్లంకి రాఘవ, మాయలేడి తాతారావు, సవలం రామకృష్ణ, పాల్గొన్నారు

## ఓటరు జాబితా తయారీ ప్రక్రియ పూర్తి చెయ్యాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సి.పార్థసారథి



**అక్షర విజేత సిద్దిపేట** గురువారం హైదరాబాద్ నుండి సచివాలయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ & రూరల్ డెవలప్మెంట్ సెక్రటరీ లోకేష్ కుమార్ మరియు కమీషనన్ అనితా రామచంద్రన్ తో కలిసి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామ పంచాయతీ శాఖ అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ విడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ రాబోయే 4-5నెలల్లో లోకల్ బాడిస్ ఎలక్షన్ల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ముందుగా గ్రామ పంచాయతీ, ఎంపిటిసి-జడ్పీటీసీ,మున్సిపల్ ఎలక్షన్లు నిర్వహించినున్నట్లు తెలిపారు. ముందుగా రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలలో 1,14,834 వార్డులకు ఎలక్షన్లు నిర్వహణ కు సంబందించిన ప్రక్రియ ఓటరు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని సూచించారు.

ఈసిఐ నిర్వహించిన అసెంబ్లీ, లోకసభ ఎలక్షన్లు సంబందించిన అన్ని మార్గదర్శకాలు ఈ స్టేట్ ఎలక్షన్లు కు వర్తిస్తాయి. కానీ గ్రామాల్లో ఎలక్షన్లు కావునా పెద్ద ఎత్తున హంగు ఆర్భాటాలతో ప్రతి ఒక్క రాజకీయ పార్టీల వారు ఎక్కువగా ఆసక్తి చూపుతారు కావున మ్యాన్ పవర్ అధిక సంఖ్యలో అవసరం అవుతుంది. ముఖ్యంగా పోలింగ్ స్టేషన్ ల ఎంపిక మరియు మెటీరియల్ తొ పాటు పోలింగ్ సిబ్బంది, బందోబస్తు కోసం పోలిస్ అధికారులు సైతం ఎక్కువ మొత్తం లో అవసరం ఉంటుంది. ఈ ఎలక్షన్లు ఒక చాలెంజింగ్ గా తీసుకుని పని చెయ్యాలని సూచించారు.

ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ను మండలాల్లో అన్ని ఎంపిడిఓ కార్యాలయాలలో డాట ఎంట్రీ ఆపరేటర్ల తో వేగంగా పూర్తి చెయ్యాలి. స్టేట్ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ తో జిల్లాల నుండి ఎంపిక చేసిన వారికి పోలింగ్ ప్రక్రియ గుర్చి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా గ్రామ పంచాయతీ అధికారులు పంచాయతీ సెక్రటరీ, ఎంపిడిఓ, ఎంపిఓ, డిఎల్పిఓ, డిపిఓ అధికారుల పనీతీరును అదనపు కలెక్టర్ తరచు పర్యవేక్షణ చెయ్యాలని ఆలాగే జిల్లా కలెక్టర్ రోజు వారిగా మానిటరింగ్ చెయ్యాలని తెలిపారు.

ఓటరు జాబితా 100% పూర్తి అయ్యాక గ్రామ పంచాయతీ లలో ఆగ్రామ రాజకీయ పార్టి ప్రతినిధుల సమక్షంలో పబ్లిస్ చేసి ఓటర్ల నుండి వచ్చే పలు ఆరోపణలు స్వీకరించాలని ప్రతి కలెక్టరేట్ లో ఎలక్షన్ సెల్ ఏర్పాటు చెయ్యాలని సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, ఆర్డిఓ సదానందం, జడ్పిసిఈఓ రమేష్, డిపిఓ దేవకీ దేవి, డిఎల్పిఓలు తదితరులు పాల్గొన్నారు

## నేడు శివంపేటకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాక!!

**-మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్.!**



**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండలంలో ని వివిధ గ్రామాలలో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు శుక్రవారం ఉదయం 10 గంటలకు శివంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం రిలీఫ్ అండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి విచ్చేయుచున్నారని, శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని మండలంలోని టిఆర్ఎస్ పార్టీనాయకులు, కార్యకర్తలు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంత చేయవలసిందిగా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## మూతబడిన పాఠశాలను తిరిగి తెరిపించాలి... పిల్లల భవిష్యత్తును కాపాడాలి



**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** తీర్యాణి మండలంలోని ఉపాధ్యాయుల బదిలిలు చేపట్టాలి మూతబడిన టి డబ్లు పి ఎస్ పాఠశాలలను వెంటనే తెరిపించి ఆదివాసి విద్యార్థులను చదువులను కొన సాగే విధంగా చూడాలని ఈ సందర్భంగ పి వో ఐ టి డి ఎ సారమ్మకు మీతో మన మనవి చేయునది ఏమనగా తిర్యాణి మండలంలోని గిరిజన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బదిలీలు పదోన్నతులు వల్ల మూతపడ్డాయి రొంపల్లి కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలో 1. అర్జున్ లొద్ది. 2 మాణిక్య పూర్ అలాగే. తంగడి పంగిడి మాధరా. కాంప్లెక్స్ పరిధిలో.టి దబ్లు పి ఎస్.బుర్సుగూడ... 2.వాడి గూడ జండగూడ గోవేన పోసుగోమ్మి రెండు కాంప్లెక్స్ లో పరిధిలో 150 మంది ఆదివాసి విద్యార్థులు చదువుకు దూరంగా వ్యవసాయ పనులు పశువుల కాపరిగా మేకలు మెస్తున్నారని ఆ పరిధిలో సిఆర్టి నియమించి ఆ పాఠశాలను పున ప్రారంభించే విధంగా చేయగలరని తుడుం దెబ్బ జిల్లా.కొ.కన్వీనర్ గెడం.సుభాష్ తెలియజేశారు.

## డిపోను సందర్శించి తనిఖీ చేసిన కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్ కుమార్



**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి** మహబూబాబాద్ డిపోను (టీ జి ఎస్ ఆర్ టి సి) కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్ కుమార్ డిపోను సందర్శించి తనిఖీ చేశారు.ఆయనతో పాటు వరంగల్ రీజనల్ మేనేజర్ విజయ భాను మరియు డిప్యూటీ ఆర్ ఎం (పి )భాను కిరణ్, డిప్యూటీ ఆర్ ఎం (ఎం) మాధవరావు కూడా ఇట్టి కార్యక్రమంలో మహబూబాబాద్ డిపో శ్రావణమాస చాలెంజ్ మరియు కార్తీకమాస చాలెంజ్ ,రాఖీ పౌర్ణమి టార్గెట్లలో వరంగల్ రీజియన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అభినందించినారు.మరియు ఆదర్శ ఉద్యోగుల అభినందన సభలో ఉద్యోగస్తులను ఉద్దేశించి ఆయన ప్రసంగించి అందరినీ అభినందించినారు.ఎక్స్ప్రెస్ అత్యధిక ఆదాయం తెచ్చిన బి.ఏ .కుమార్, పల్లె వెలుగులో అత్యధిక ఆదాయం తెచ్చిన బి.జ్యోతి, రాములు మరియు టీమ్ డ్రైవర్ ఆర్బిసింగు, రఫీ లను క్యాష్ అవార్డ్స్ ఇచ్చి ప్రశంసించినారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్,(టి ఐ3) మల్లికార్జున్, సూపర్డెంట్ (పి) శ్యాం ప్రసాద్, (ఎమ్ ఎఫ్) రాజేందర్, (ఏ ఎమ్ ఎఫ్) పాపిరెడ్డి సెక్యూరిటీ ఇంచార్జ్ సత్యనారాయణ,ఆఫీసు సిబ్బంది ,ఉద్యోగస్తులు అందరూ పాల్గొన్నారు.

# శుభం గార్డెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం



**అక్షర విజేత సిద్దిపేట** ఈ సమీక్షా సమావేశంలో హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి, ఏఎస్పీ సతీష్, మున్సిపల్ ఛైర్ పర్సన్ ఆకుల రజిత, తహసీల్దార్ రవీందర్, సిద్దిపేట డిఇఓ శ్రీనివాస్ రెడ్డి,కరీంనగర్ డిఇఓ జనార్దన్ రావు, హన్మకొండ డిఇఓ వాసంతి, హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట, చిగురుమామిడి, సైదాపూర్ భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల ఎంఇఓలు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, రెసిడెన్సియల్ స్కూల్ లు, కేజీబివిలు, మాడల్ స్కూల్స్ , ప్రభుత్వ, జెడ్పి హై స్కూల్స్, ప్రాథమిక పాఠశాలల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యులు, వివిధ సంక్షేమ హాస్టళ్ళ వార్డెన్లు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని రకాల విద్యాసంస్థలలో జరుగుతున్న విద్యాస్తాయిలు మరియు సమస్యలపై మంత్రివర్యులు సమీక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తుంది.రాష్ట్రవ్యాప్తంగా 25 వేల ప్రభుత్వ పాఠశాలలలో 11 వేల కోట్ల రూపాయలతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతులను మెరుగుపరిచాము.సంవత్సరాల తరబడి తీరని సమస్యలను పరిష్కరించాము.నియోజకవర్గంలోని విద్యార్థులు పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, క్రీడలు మరి సామాజిక రంగాలలో ముందు ఉండేలా విద్య బోధన జరగాలి.

ఉపాధ్యాయులు చైతన్యావంతమైన సమాజ నిర్మాతలు శిశు కేంద్రీకృత విద్యా కొనసాగాలి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రజల దృష్టికి తీసుకెళ్లుతా 35 వేల మంది ఉపాధ్యాయులకు ట్రాన్స్ఫర్ లు చేశాము.విద్యార్థుల స్ట్రెంత్ ప్రకారం ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఉండేలా చెర్యలు తీసుకుంటాము.రాష్ట్రవ్యాప్తంగా 5 వేల కోట్లతో 30 నియోజకవర్గాలలో 25 ఎకరాల్లో సమీకృత గురుకుల విద్యాలయాలను ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనుంది

కోహెడ మండలంలోని తంగళ్లపల్లిలో 150 కోట్ల రూపాయలతో సమీకృత గురుకుల విద్యాసంస్థలు ఏర్పాటు చేయుటకు చెర్యలు తీసుకుంటున్నాము.కొడంగల్, వైరా తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గంలోనే ఏర్పాటు చేస్తున్నాము.

గురుదేవోభవ అని మీరు దేవుని లాగా గౌరవించబడుతున్నారు.ప్రతీ ప్రభుత్వ విద్యాసంస్థకు ఫ్రీ వాటర్ సప్లై చేస్తా.ప్రతీ గురుకుల విద్యాలయంలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తాము.డి ఈ ఓ లు, ఎం ఈ ఓ లు, హెచ్ఎం లు, హాస్టల్ వార్డెన్లు విద్యాలయాల్లో అవసరమైన మౌలికవసతులు, విద్యావసతుల కల్పన కొరకు నివేదికలు పంపండి.కాలేజీలు, స్కూళ్లు, హాస్టళ్ళ వారిగా సమస్యల వివరాలను ప్రభుత్వం చూసించిన 55 అంశాల ఫార్మాట్ లో సేకరించిన సమస్యలపై రెండు మూడు రోజుల్లో ఉపముఖ్యమంత్రి నేత్రుత్వంలో నిర్ణయం తీసుకుంటాము.

అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో త్వరలో బెడ్స్ సరఫరా చేస్తాము.అన్ని పాఠశాలలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలను జిపి స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శిల ద్వారా నిర్వహించాలి.హుస్నాబాద్ నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులనుండి 100% ఖర్చు చేస్తా.అన్ని విద్యాసంస్థలను పోలీస్ అధికారులు సందర్శించి డ్రగ్స్, క్రమశిక్షణ పై అవగాహన కల్పించాలి.నేను ఈ స్థాయిలో ఉండడానికి వివిధ స్థాయిలలో ఉపాధ్యాయులే కారణం.ఐఐటి లలో మీ మీ పాఠశాలల నుండి ఎంతమంది విద్యార్థులు సీటు సంపాదించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి.విద్యార్థుల్లో పాఠ్యపుస్తకాలలోని విద్యనే కాకుండా మానసిక ధృఢత్వం, సమయస్ఫూర్తి, మనోధైర్యం కల్పించాలి.సమస్యల పట్ల అవగాహన కల్పించాలి. నేర్చుకుంటూ చదువుకునేలా చూడాలి.

స్కూల్లో కాలేజీలను విసిట్ చేస్తా వాంఛనీయ మార్పు కనపడాలి.ఉపాధ్యాయుల సమయపాలన పాటించాలి. క్రీడలలో రాణించే నియోజకవర్గం లోని విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను అందిస్తా.సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గ్రామస్తులను పిలిచి ఆ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి ప్రైవేటు పాఠశాలలకు బదులుగా ప్రభుత్వ పాఠశాలలకే విద్యార్థులను పంపేలా మోటివేట్ చేయాలి.సెప్టెంబర్ 17వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి రేషన్ కార్డులు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికి ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. గౌరవెల్లి ప్రాజెక్టుకు 431 కోట్ల రూపాయలు తీసుకువచ్చిన.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1150 మండలాలలో 350 మోడల్ స్కూల్లను మాత్రమే ఏర్పాటు చేయగా కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు 31 మండలాల్లో 28 మోడల్ స్కూల్ లను తీసుకువచ్చిన.

తెలంగాణా స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య కామెంట్స్ విద్యా అభివృద్ధికి నాంది.

ప్రపంచంలోని 193 దేశాలను సర్వే చేస్తే మానవ వనరుల అభివృద్ధిలో దేశం 134 వ ర్యాంక్ లో ఉండడం దురదృష్టకరం దానిని మార్చే భాధ్యత ఉపాధ్యాయుల పై ఉంది.ఉపాధ్యాయుల కృషి వలన విద్యా వ్యవస్థ ప్రగతి సాధించింది.విద్యా, వైద్యం దేశానికి రెండు కండ్ల వంటివి. మూడు కాలాలతో అద్భుతమైన వాతావరణం కలిగిన ఈ దేశంలో సహజ వనరులలాగే మానవ వనరుల అభివృద్ధి జరుగాలి.ఉపాధ్యాయులు కాలానికనుగుణంగా వృత్తినైపుణ్యం పెంచుకోవాలి.

అన్ని అభ్యాసన స్థాయిల విద్యార్థులపై ఉపాధ్యాయులు ద్రుష్టి పెట్టాలి.హుస్నాబాద్ ఏఎస్పీ సతీష్ మాట్లాడుతూ సేల్ ఫోన్ ను విద్యార్థులు వాడడం వలన సైబర్ క్రైమ్ పెరుగుతుంది.ఆన్లైన్ గేమ్స్ తో అజాగ్రత్త వలన తల్లిదండ్రుల అమౌంట్ సైబర్ నేరగాళ్ళ పాలవుతుంది.సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు అన్ని స్థాయిల పోలీస్ అధికారులము స్కూల్స్ ను విజిట్ చేసి డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పిస్తున్నాము.స్కూల్ ప్రారంభంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ మరియు డ్రగ్స్ గురుంచి వివరించాలి.

# న్యాయానికే న్యాయం కరువు

## - స్వతంత్ర సంస్థలే కోర్టులా? - న్యాయం ఆలస్యమైనా అమృతం...



**అక్షరవిజేత,తెలంగాణ** స్వాతంత్ర దర్యాప్తు సంస్థలైన సిబిఐ, ఈడి, ఐటి, ప్రాధాన్యతపై దేశ పబ్లిక్ కి ఎప్పుడో నమ్మకం సన్నగిల్లి పోయింది. వాటి పనితీరును గమనించిన ప్రజానీకం దర్యాప్తు సంస్థలపై మండిపడుతున్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఉన్న కవితకు సుప్రీంకోర్టు బెయిల్ వచ్చింది. దీంతో న్యాయస్థానంలో న్యాయం జరుగుతుందని నమ్మకాన్ని, విశ్వాసాన్ని సుప్రీంకోర్టు నిలబెట్టుకున్నట్లు అయింది. మంగళవారం కవితకు బెయిల్ ఇస్తూ తీర్పు ఇవ్వడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నాయి. ఈడి దర్యాప్తు పూర్తయింది... సిబిఐ ఛార్జ్ షీట్ దాఖలయింది. కేసు విచారణ కోర్టు పరిధిలోకి వచ్చేసింది. ఇదంతా ఒక ఎత్తు అయితే లిక్కర్ కేసులో దర్యాప్తు సంస్థల పనితీరుపై సుప్రీంకోర్టు అసహనం మరోసారి వ్యక్తం అయింది. న్యాయం పేరిట వచ్చిన కేసులో న్యాయానికే ప్రాధాన్యత ఇవ్వడం లేదని సుప్రీంకోర్టు మండిపడింది. అసలు కోర్టులు కంటే స్వాతంత్ర దర్యాప్తు సంస్థలే న్యాయాన్ని నిర్ధారించేలా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. పరిష్కార మార్గం లేకుండా నిందితులను జైల్లో విచారణ పేరుతో కాలాన్ని ఎలా సాగదీస్తారని ప్రశ్నలు సంధించింది. అప్రూవర్ గా మారిన నిందితుడి వాంగ్మూలమే నిజమైన సాక్ష్యంగా పరిగణించడం... ఎంత వరకు కరెక్ట్ అని సుప్రీం కోర్ట్ నిలదీసింది. ఒకపక్క మహిళా ప్రాధాన్యత దేశంలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉంటున్నాయి. మరోపక్క ఒక అడుగు ముందుకేసి ప్రజల కోసం లీడర్ గా రావాలనుకున్న మహిళ నేతలపై కూడా... ఇతర నేతలు, పార్టీలు అదే తీరును కనబరుస్తున్నాయి. మహిళను కేసు పేరిట జైల్లో పెట్టి సరైన ఆధారాలు లేకుండా కాలయాపన చేస్తూ కొనసాగించడం సరైంది కాదని మేధావులు, న్యాయ శాస్త్ర నిపుణులు మండిపడుతున్నారు. ఇది మోది ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న న్యాయ దాడి అని దుమ్మెత్తి పోస్తున్నారు. మొన్నటి సమావేశంలో మోడీ మహిళలపై చేసిన వ్యాఖ్యలు మాటల వరకే గాని... చేతలు మాత్రం దాడులే అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంస్థలతో దాడి చేయించి ధైర్యాన్ని నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తున్నారని ప్రజాసంఘాలు న్యాయ నిపుణులు మండిపడుతున్నారు. ఏది ఏమైనా ఆధారాలు లేకుండా కవితను జైల్లో విచారణ పేరుతో కొనసాగించడం సమాజానికి చెడు సమస్యాత్మక పరిస్థితే అంటున్నారు. ఒక నిందితుడి ఆరోపణలతో ఇంకొకరిని నిందితురాలిగా చేయడం సరైనది కాదు. దర్యాప్తు సంస్థ అనుసరిస్తున్న ప్రక్రియపై ప్రజలు మండిపడుతున్నారు. ఆధారాలు లేకుండా ఆరోపణలతో నెలల, సంవత్సరాల్లో గడిపేస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక కవిత కేసు మాత్రమే కాదు చాలా కేసుల్లో సిబిఐ పరిష్కార మార్గాల కంటే ఆరోపణల హడావుడి ఎక్కువ అంటున్నారు. కొన్ని సందర్భాల్లో దర్యాప్తు సంస్థలే తీర్పును నిర్ధారించేలా వ్యవహరించడం ఘోరం. కోర్టుల్లో సైతం తమ ప్రాధాన్యత తగ్గిపోతుందని విచారణ, దర్యాప్తు పేరుతో ధైర్యాన్ని నిర్వీర్యం చేసి అప్రూవర్ గా మార్చే ప్రయత్నాలు చేస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు కవిత విషయంలో కూడా ఒక ఆధారం చూపలేకపోయిందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఫోన్ డేటాను కవిత ధ్వంసం చేసిందన్న ఆరోపణ కూడా సుప్రీంకోర్టు తిరస్కరించింది. అయితే భవిష్యత్తులో సుప్రీంకోర్టు తీర్పు పై విశ్వాసం ఉంటుందని చెప్పుకోవచ్చు కానీ... స్వాతంత్ర్య దర్యాప్తు సంస్థలు ఇష్టానుసారంగా అనుసరిస్తున్న విధానాలపై ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అలా అయితేనే సంస్థలకు మంచిదని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు...

# ఘనంగా హనుమాన్ వార్షికోత్సవం

## -నాగవల్లి దళములతో అలంకరణ



**అక్షర విజేత కొండపాక (కుకునూరు పల్లి)** కుకునూరు పల్లి మండల కేంద్రంలో కుకూనూర్ పల్లి వేపచెట్టు ఆంజనేయస్వామి దేవాలయ6 వ వార్షికోత్సవం నేడు వైభవంగా నిర్వహించారు . వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారికి అభిషేకము. ప్రత్యేక పూజలు .నాగవల్లి దళములచే అలంకరణ. నానావిధ పుష్పాలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు స్వామివారికి ఉదయం అభిషేకము మధ్యాహ్నము సహస్రనామలతో నాగవల్లి దళములచే అలంకరణ పంచామృత అభిషేకము నిర్వహించరు కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాచంనవీన్ కుమార్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాడు రంగం గారు ఆలయ అర్చకులు భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయినారు.

# వైభవంగా ఆర్ద్రా మహెూత్సవం



**అక్షర విజేత కొండపాక** మర్పడగ శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది ఉదయం 6.30 గంటలకు గణపతి పూజతో కార్యక్రమం క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ పర్యవేక్షణలో ప్రారంభం కాగా అమ్మవారికి విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించారు పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు అనంతరం సంతాన మల్లికార్జున స్వామి వారికి లఘున్యాస పూర్వకంగా సంతాన పాశు పతం అభిషేకం నిర్వహించారు ఉదయం 9 గంటలకు రుద్రకలశ స్థాపన చేసి నవగ్రహ,దిక్పాలక పూజ నిర్వహించారు సుబ్రహ్మణ్య స్వామి వారికి పంచామృత ఫలరస అభిషేకం జరిగింది అనంతరం సంతాన పాశుపత హవనం పూర్ణాహుతి జరిగాయి తదనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు గట్టు విఠల్ మర్యాల రవీందర్ తిరుపతి రెడ్డి చీకోటి రాజేంద్రప్రసాద్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

# వికాస్ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం



**అక్షరవిజేత,నిర్మల్ ప్రతినిధి :** భైంసా వికాస్ హైస్కూల్లో జాతీయ క్రీడల దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది .హాకీ ఛాంపియన్ జీవిత చరిత్ర గురించి ప్రధానోపాధ్యాయులు గాంధారి రాజన్న మరియు మేనేజింగ్ డైరెక్టర్ నిమ్మ రవినా అదే విధంగా కరస్పాండెంట్ రత్న శేఖర్ విద్యార్థులకు తెలియజేశారు .వికాస్ హై స్కూల్ నుంచి అండర్ 16 విభాగంలో జిల్లా స్థాయి క్రికెట్ కు ఎంపికైన ఎస్ నందకిషోర్ ను మరియు కోచ్ రాజు ,రాజశేఖర్ ను సన్మానించడం జరిగింది. అదేవిధంగా తెలుగు భాష దినోత్సవంను పురస్కరించుకొని తెలుగు భాష ఉపాధ్యాయుడు అజారి గణేష్ ని మేనేజింగ్ డైరెక్టర్ రవీనా మరియు ప్రిన్సిపాల్ గాంధారి రాజన్న ,కరెస్పాండెంట్ రత్నశేఖర్. మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

# సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ తో ఫోన్ స్వాధీనం



**అక్షర విజేత సిద్దిపేట** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సి ఈ ఐ ఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితునికి అప్పగించిన వన్ టౌన్ ఎస్ఐ కనకయ్య గౌడ్, అఖిల్, సంతోష్ కుమార్, సల్మాన్ అనే వ్యక్తులు సిద్దిపేట పట్టణంలో తమ ఫోన్లు పోగొట్టుకున్నామని పిర్యాదు చేయగా ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సి ఈ ఐ ఆర్ గౌట్ ఇన్ అనే వెబ్సైట్లో ఫోన్ల యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడరు. అట్టి ఫోన్లలో దొరికిన వ్యక్తులు ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం సిద్దిపేట %×% టౌన్ పోలీసులకు చేరింది.సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తుల నుండి ఫోన్ స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి అందజేయడం జరిగింది.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించిన సిద్దిపేట ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్



అక్షర విజేత సిద్దిపేట రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం ఎలా అవుతున్నాయి, మరియు ట్రాఫిక్ వైలేషన్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని, దానివల్ల మీకు ప్రమాదం మీ ఎదుటి వారికి ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపినచో రోడ్డు ప్రమాదాల నివారించడం సులభం అవుతుందన్నారు.

మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. సిద్దిపేట పట్టణంలో త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ అండ్ నెగ్లిజెన్సీ డ్రైవింగ్, విత్ఔట్ హెల్మెట్, తదితర ట్రాఫిక్ వైలేషన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసిన 19 వాహన యజమానులకు పాత పెండింగ్ చాలాన్స్ ఉన్న వాహనదారుల ద్వారా 9,875/- రూపాయలు కట్టించడం జరిగింది. వాహనాలపై పెండింగ్ చాలాన్ ఉన్న వాహనదారులు ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలని సూచించారు.

# పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**-8 మందిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు**

**-19,100 రూపాయల నగదు, 7 బైక్ లు స్వాధీనం**



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: బెల్లంపల్లి మండలం తాళ్ళ గురిజాల పోలీస్ స్టేషన్ పరిధి బుగ్గ గుట్ట సమీపంలోని మామిడి తోటలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్న 8మందిని పట్టుకున్నట్లు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎస్ఐ లచ్చన్న తెలిపారు.

నమ్మదగిన సమాచారం మేరకు గురువారం సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై రైడ్ చేసి 8 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 19100 వేల రూపాయల నగదు, ఎనిమిది మొబైల్ ఫోన్లు, ఏడు బైక్ లు, పేక ముక్కలు పట్టుకోవడం జరిగిందన్నారు. పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు, బైక్ లు, సెల్ ఫోన్లు, పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ కి అప్పగించడం జరిగిందన్నారు.

# దోమలు వృద్ధి చెందకుండ మిలాతిన్ మందు స్ప్రే చేసిన పంచాయతీ సిబ్బంది



అక్షర విజేత పిట్లం. కామారెడ్డి జిల్లా పిట్లం మండల పరిధిలో గల రాంపూర్ గ్రామంలో దోమలు వృద్ధి చెందకుండా మిలతిన్ అనే మందును స్పీట్ చేపిస్తున్న ట్టు ఎక్కడైతే నీరు నిలువ ఉన్నదో. అంతేకాకుండా డ్రైనేజీలలో కూడా దోమల లావాను ఈ స్ప్రేర్ ద్వారా దోమలు పెరగకుండా ఉంటుందని రాంపూర్ పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ తెలిపారు గురువారం పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ ఆధ్వర్యంలో మందులు స్ప్రే చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణ కొరకు కూడా త్వరలో ఫాగింగ్ చేయడం జరుగుతుందని ప్రజలను బాగా చూసుకుంటామని అలాగే దోమ కాటు వలన రాంపూర్ గ్రామంలో చాలావరకు చాలామంది హాస్పిటల్లో అడ్మిట్ అవుతున్నారని నా దృష్టికి వచ్చింది కాబట్టి త్వరలోనే ఈ కార్యక్రమాన్ని కూడా చేసి ఏఎన్ఎం ద్వారా గ్రామంలో సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సమాయత్తం కావాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి**



అక్షరవిజేత,నిర్మల్ ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సమాయత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో హైదరాబాద్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఎన్నికల నిర్వహణకు గాను ప్రతి వార్డుకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు కొరకై ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి 650 ఓటర్లు మించిన వార్డులలో రెండవ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. మూడు దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికలు, చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు గాను అవసరమైన జోనల్ ఆఫీసర్ మైక్రో అబ్జర్వర్ ఎఫ్ ఎస్ టి వి ఎస్ టి ఎస్ ఎస్ టి సిబ్బంది ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ అధికారి తదితర వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని ఆదేశించారు. ఎలక్షన్ నిర్వహణ కొరకై బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉంచడానికి సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించాల దానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఏమాత్రం అజాగ్రత్తకు తావివ్వకుండా, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాలని, సెప్టెంబర్ 21 న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందని తెలిపారు. ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే వాటిని పరిశీలించి ఓటరు జాబితాలో చేర్చే అధికారం కేవలం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ చట్టం-2018 తో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహన కలిగివుండాలని, ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటరు జాబితాను గ్రామ పంచాయతీల వారీగా రూపొందించుకోవాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించాలని సూచించారు.సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఎంపిడిఓలు తమతమ మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వాటి స్థితిగతులను పరిశీలించాలని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో 600 వరకు ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల సంఖ్య 650 దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఒక వార్డులోని ఓటరుకు మరో వార్డులో ఓటు హక్కు ఉండకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సమకూర్చుకోవాలని, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి,వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, ర్యాండమైజెషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల స్థాయిలోనూ ప్రత్యేకంగా ఎలక్షన్ సెల్ లను నెలకొల్పి,ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చూడాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అలసత్వాన్ని ఉపేక్షించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఎంపిడిఓ లు, పంచాయతీ.అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలి

**-సిపిఎం రైతు సంఘం మండల కమిటీ డిమాండ్**



అక్షర విజేత కొండపాక రుణమాఫీకి ఎలాంటి షరతులు లేకుండా రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని సిపిఎం, తెలంగాణ రైతు సంఘం కొండపాక మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యాలయం ముందు గురువారం రోజు ధర్నా చేశారు. తహసిల్దార్ దిలీప్ నాయక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య,రైతుసంఘం మండల కార్యదర్శి ముడోజు కనకచారి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అయినా కూడా ఇంకా అనేక మంది రైతులకు రుణమాఫీ అందలేదని ఆయన విమర్శించారు. ఇంకా 13 వేల కోట్ల రూపాయలు రైతాంగానికి మాఫీ చేయాల్సి ఉందని రెండు లక్షల పైన అప్పు ఉన్న రైతులకు నేటికీ మాఫీ చేయలేదని అంతకన్నా తక్కువ ఉన్న రైతాంగాన్ని కూడా అనేక రకాలుగా సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని రైతాంగానికి మాఫీ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు మాఫీకి అన్ని రకాల అర్హతలు ఉన్న ఆధార్ కార్డులో తప్పులు ఉన్నాయని బ్యాంకు రుణ ఖాతాలో తప్పులు ఉన్నాయని వేరే వారికి ఆధార్ కార్డు లింక్ అయిందని కుటుంబంలో ఎక్కువ ఉన్నారని పాస్ పుస్తకంలో తప్పు ఉందని పలు రకాల సాంకేతిక కారణాలు రావడంతో లక్షలాది మందికి మాఫీ కాలేదని వీటన్నిటిని సరిచేసి ఈ నెల చివరి వరకు మాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపడే కృష్ణారెడ్డి కనకచారి జిల్లా నాయకులు అమ్ముల బాల్ నర్సయ్య,నర్ర ప్రతాప్ రెడ్డి రవీంద్ర చారి బోడిగం చంద్రారెడ్డి,దొమ్మటరోడ్డ బెల్లమయ్య,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు రైతులు పాల్గొన్నారు

# క్రీడా దినోత్సవం పురస్కరించుకుని ఫిజికల్ డైరెక్టర్లకు ఘన సత్కారం



అక్షర విజేత, దేవరపల్లి జాతీయ క్రీడల దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ వారి ఆదేశాలనుసారం. తూర్పుగోదావరి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య, తూర్పుగోదావరి జిల్లా నిర్వహిస్తున్న స్కూల్ స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమం. రాజమహేంద్రవరం. నేతాంజ స్కూల్ నందు గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి వాసుదేవరావు, డి వై ఇ వో. నారాయణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దేవరపల్లి మండలం. జడ్పీహెచ్ఎస్ పల్లంట్ల ఫస్ట్ ప్లేస్ లో ఉన్న పిడి ఓరుగంటి రామకృష్ణ రాజుకు ఘన సత్కారం చేశారు. స్కూల్ గేమ్స్ నిర్వహణ కార్యదర్శి. ఎస్సార్ కెవి స్వామి, ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ సంగం. వీరబాబు హెచ్ఎం వరలక్ష్మి , రామన్నపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, పేరం.రవీంద్రనాథ్, దేవరపల్లి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, బి. ,శ్రీలక్ష్మి, మన్నేన సూర్యనారాయణ దేవరపల్లి హై స్కూల్ పిడి ఓరిగంటి నాగరాజు, చిన్నాయగూడెం హై స్కూల్ పిడి, ఆచంట వెంకటేశ్వరరావు, రామన్నపాలెం హై స్కూల్ పిడి టి సరస్వతి, తదితర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తొలి న్యాయశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజుగా ఘనంగా వేడుకలు

అక్షరవిజేత, దేవరకొండ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలో తొలి నాయశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చెసిన రోజు సందర్భంగా దేవరకాండ పట్టణ, కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ కు పూలమాల వేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘుల జేఏసీఆధ్వర్యంలో ఈ కర్యక్రమం నిర్వహించారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంబాలపల్లి వెంకటయ్య చోలేటి భాస్కరా చారి ప్రజాసంఘా నాయకులు పోతెం సహదేవుడు టీఎస్ ఎంఆర్పిఎస్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి వికలాంగుల రాష్ట్ర నాయకులు వెంకటాచారి, వికలాంగుల రాష్ట్ర నాయకులు రవీంద్ర నాయక్, ఎమ్మార్పీఎస్ దేవరకొండ మండల అద్యక్షులు మారేపల్లి యాదగిరి,టీఎస్ ఎంఆర్పిఎస్ చింతపల్లి మండల అధ్యక్షులు సందె ఏస్తు, టీఎస్ ఎంఆర్పిఎస్ చింతపల్లి నాయకులు రమణంపల్లి వెంకటయ్య, టీఎస్ ఎమ్మార్పీఎస్ పీఏ పల్లి మండల అధ్యక్షుడు నాయకులు. మతంగి జాన్, కావల కృష్ణయ్య, లక్షణ, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు



# డిప్యూటీ ఈ ఓ ఎంఈఓ ప్రమోషన్లు ఇవ్వాలి

## - అమరేందర్ రెడ్డి విష్ణువర్ధన్



అక్షర విజేత పెబ్బేర్ తపస్ పెబ్బేరు శ్రీరంగాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు పెబ్బేరు శ్రీరంగాపూర్ మండలంలోని వివిధ ఉన్నత ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ జిల్లా సాంస్కృతిక కన్వీనర్ సుదర్శన్ జిల్లా మీడియా కన్వీనర్ శశివర్ధన్ జిల్లా టెక్నికల్ కన్వీనర్ మల్లేష్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ సతీష్ కుమార్ మండల కార్యదర్శి సురేందర్ సురేష్ తదితర తపస్ ఉపాధ్యాయ బృందం... పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమరేందర్ రెడ్డి విష్ణువర్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏకీకృత సర్వీస్ రూల్స్ ను క్లియర్ చేసి డిప్యూటీ ఈవో ఎంఈఓ జూనియర్ లెక్చరర్ డైట్ లెక్చరర్ ప్రమోషన్లు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 5 డిఏ లతోపాటు పిఆర్సి నీ వెంటనే అమలు చేయాలని

కేజీబీవీ %హూ% ఉద్యోగులకు ఉద్యోగ భద్రతను కల్పిస్తూ మినిమం టైం స్కేల్ ఇవ్వాలని %ఎవం% చేసిన ఎస్ జి టి ఉపాధ్యాయులకు కూడా ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా అవకాశం కల్పించాలని మోడల్ స్కూల్ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# ప్రభుత్వ స్థలంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్ కేసు నమోదు

అక్షర విజేత నంగునూరు:- నంగునూరు మండలం ముంద్రాయి గ్రామంలో ప్రభుత్వం అనుమతి లేకుండా మట్టిని తవ్వి టిప్పర్ లో నింపుకొని అక్రమ వ్యాపారం చేయుచున్న నాలుగు టిప్పర్లను, ఒక జెసిపి, ఒక హిటాచి, పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, రాజగోపాలపేట పోలీసులు దండ్ల కనకయ్య బత్తుల అశోక్, బోదాస్ విష్ణు, శివరాత్రి మహేష్,దండ్ల మధు, రాంకుమార్, ఆరుగురు కలిసి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ముంద్రాయి గ్రామ శివారులో అక్రమంగా మట్టిని తవ్వి టిప్పర్లల్లో నింపుకొని వ్యాపారం చేయుచున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు ,రాజగోపాలపేట పోలీసులు వెళ్లి జెసిపి, హిటాచి మరియు టిప్పర్లను సీజ్ చేయడం జరిగిందిరాజగోపాలపేట ఎస్ఐ అసిఫ్ మైనింగ్ డిపార్ట్మెంట్ కు మరియు ఆర్టీవో డిపార్ట్మెంట్ కు తగు చర్య గురించి సమాచారం అందించడం జరిగింది ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూలి పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, మట్టి తవ్వి అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసిచర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక



కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడంజరిగిందన్నారు .గ్రామాలలో,పట్టణాలలో ఇసుక, మట్టి, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందది అన్నారు

# ఇసుక సరఫరా లేక ఇబ్బంది పడుతున్న భవన నిర్మాణ కార్మికులు

అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలో భవన నిర్మాణాలు చేపట్టాలంటే అవసరం అయ్యే ముఖ్యమైన వస్తువైన ఇసుక సరఫరా లేక భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భవన నిర్మాణ ఐక్య కార్మిక సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు స్లాట్ బుక్ చేసి ప్రభుత్వపరంగా చెల్లించాల్సిన డబ్బులు చెల్లించిన స్థానికంగా ఇసుక సరఫరాను చేయడంలో అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, దాని ఫలితంగా ఇంటి నిర్మాణానికి ఉపయోగపడే సెంట్రింగ్, కార్పెంటర్స్, ప్లంబర్, వెల్డర్స్, ఎలక్ట్రిషన్,లేబర్స్,పెయింటర్స్, మార్బుల్స్, ట్రాక్టర్ యజమానులు, పిఓపి రంగాలకు చెందిన కార్మికులు పనులు లేకుండా ఖాళీగా ఉంటున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే ఇసుకను అందించే ఏర్పాటు చేస్తే 9 రంగాలకు చెందిన కార్మికులు



పనిచేస్తూ జీవిస్తారని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు గెల్లి రాయలింగు , అధ్యక్షులు తాడిశెట్టి రామ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎలగం శ్రీనివాస్, కోశాధికారి సంకరి కృష్ణ , చిలక రమేష్, సిహెచ్ నరసయ్య, జానీ ,తిరుపతి, శ్రీనివాస్ మల్లేష్, బి మురళి, సుధాకర్, ఓం పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ వితరణ



అక్షర విజేత పిట్లం. పిట్లం జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులకు పూర్వ యూత్ కాంగ్రేస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ ఇమ్రోజ్ స్పోర్ట్స్ యూనిఫార్మ్ స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షకీల్, వెంకీ,అద్నాన్, జియా, సుధాకర్, నవీన్,ఇమ్రాన్,జంగీర్. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్.



అక్షర విజేత సిద్దిపేట విపిఓ వ్యవస్థను మరింత బలపరచాలి. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిడి ఫైల్స్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ సందర్భంగా సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ సూచించారు.




అంకితభావంతో విధులు నిర్వహించాలని,అదే సమయంలో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల గురించి మరియు ప్రజలు ఎవ్వరూ సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ బుక్స్ తనిఖీ చేశారు, గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే పర్యవసానాల గురించి గురించి స్కూల్ లలో కాలేజీలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలు అమ్మే వారిపై సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు.

గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని తెలిపారు.గ్రామాలలో మండల కేంద్రంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించే వారిపై నిఘా పెంచాలని తెలిపారు ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలని సూచించారు.పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించి ప్రజల యొక్క సాధక బాధకాలు తెలుసుకోవాలని సూచించారు. ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించారు.

నూతన చట్టాల గురించి గ్రామాలలో మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. సిబ్బంది యొక్క సాధక బాధలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు.

ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు.స్కూళ్లు కాలేజీలు బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో పనిచేయని సీసీ కెమెరాలు గురించి సంబంధిత వ్యాపారులు ప్రజాప్రతినిధులతో కలసి నేను సైతం ద్వారా రిపేర్ చేయించాలి, మరియు కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి వ్యాపారస్తులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్టికల్ వారిగా విధులు నిర్వహించే సిబ్బంది గురించి అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలు చేశారు ప్రతి సమాచారాన్ని ఆన్లైన్ చేయాలని సూచించారు.విధినిర్వహణలో పోటీపడి విధులు నిర్వహించే వారికి ప్రతి నెల రివార్డులు అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలని తెలిపారు.

పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపి మధు, దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ కమలాకర్, మిరుదొడ్డి ఎస్ఐ పరశురామ్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, ఏఎస్ఐ శేఖర్, హెడ్ కానిస్టేబుళ్లు ప్రమోద్, సత్తయ్య, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు చెందించిన కేసు

-మొబైల్ దొంగలను పట్టుకున్న పోలీసులు.

-ఇద్దరు అరెస్టు,మరో ఇద్దరు పరారీ

-వివరాలు వెల్లడించిన షాద్ నగర్ ఏసిపి రంగస్వామి.!






**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** తాళం వేసిన షాపులనే టార్గెట్ చేస్తూ.. చోరీలకు పాల్పడుతూ దొంగలు హడలెత్తిస్తున్నారు.పట్టణ ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం, మొబైల్ షాఫ్ యజమాని ఇచ్చిన పిర్యాదు మేరకు గాను,,,ఆగష్టు 19వ తేదీ పట్టణ చౌరస్తాలో ఉన్న జిఆర్ మొబైల్స్ లో రాత్రి మొబైల్ దొంగతనం జరిగిందని తెలుసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించగా,,విస్తూ పోయె నిజాలు బయటపెట్టారు.ఆరుగురు వ్యక్తులు ఏ1గంగాధర్, ఏ 2.అనిల్, ఏ 3.హనుమంత్ రాజు,ఏ 4.పృధ్విరాజు, ఏ 5.అభి, ఏ 6.శశి ఒక గాంగ్ గా ఏర్పడి ముందుగా రెక్కి నిర్వహించి, అనంతరం రాత్రి పూట దొంగతనాలకు పాల్పడుతున్నారని, ఇందులో భాగంగానే 19వ తేదీ అర్దరాత్రి షాఫ్ తాళాలు విరగ్గొట్టి,నిందితుల వద్ద నుండి పదివేల రూపాయలు నగదును జప్తు చేసినట్లు తెలిపారు. కేవలం షాద్ నగర్ పట్టణంలోనే కాకుండా షాబాద్ మరియు మొయినాబాద్ ప్రాంతాల్లో కూడా దొంగతనాలకు పాల్పడ్డారని ఏసీపీ తెలిపారు.క్రైమ్ నెంబర్ 640/2024, **U/Sec 331(4), 305 BNS** కేసు పెట్టి వారిని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.కాగా,ఈ కేసును ఛేదించడంలో ప్రధాన పాత్ర పోషించడానికి కారణం అయిన శంషాబాద్ డీసీపీ,శంషాబాద్ అడిషనల్ డీసీపీ,షాద్ నగర్ ఏసీపీ పర్యవేక్షణలో గురువారం కేసు విచారణాధికారి ఇన్స్పెక్టర్ పి. విజయ్ కుమార్,సీసీస్.ఇన్స్పెక్టర్ పవన్,సబ్ ఇన్స్పెక్టర్ అవినాష్, ఇంకా డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ సి.శరత్ కుమార్,కానిస్టేబుల్ సిబ్బంది నరేందర్,కృష్ణ,శంకరయ్య,మహేశ్, రాజేశ్,రఫీ లను అభినందించారు .

## అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు నాలాలను కాపాడాలి

-హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫిర్యాదు చేసిన

-"ది'సిటిజన్స్ కౌన్సిల్ జనరల్ సెక్రెటరీ షేక్ ఆరిఫ్ మొహమ్మద్,

-జాయింట్ సెక్రటరీ బి. ఉపేందర్ నాధ్ రెడ్డిలు



**అక్షర విజేత రాజేంద్రనగర్** గండిపేట్ మండల్ మణికొండ మున్సిపల్ పరిధి నేక్నాపూర్ గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 20 లోని ప్రభుత్వ భూమి పూర్తిగా అన్యాక్రాంతం అయ్యిందని కొందరు కబ్జా కోరులు కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను నేరుగా మణికొండ, ది'సిటిజన్స్ కౌన్సిల్ ఆద్వర్యంలో జనరల్ సెక్రెటరీ షేక్ ఆరిఫ్ మొహమ్మద్, జాయింట్ సెక్రటరీ బి. ఉపేందర్ నాధ్ రెడ్డిలు కలసి,ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఉపేంద్రనాథ్ మాట్లాడుతూ నెక్నాపూర్ సర్వే నంబర్ 20 లోని ప్రభుత్వ భూముల ఆక్రమణకు గురయ్యాయని,హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలసి వివరించడం జరిగిందన్నారు.బుల్కాపూర్ నాలా,పందెం వాగు,బఫర్ జోన్, పార్కులను, ఆక్రమించి బహుళ అంతస్థుల భవనాలను నిర్మించారాని వాటికి అనుమతులు ఇచ్చిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందాన్నారు.అందుకు హైడ్రా కమిషనర్ స్పందింస్తూ త్వరలోనే మణికొండ ను సందర్శించి ఆక్రమాణలకు గురైన వాటిని పరిశీలించి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.

## కుటుంబ నిర్ధారణ వివరాల సేకరణ ప్రారంభం

-హాజీపల్లి గ్రామంలో మొదలైన ఇంటింటి సందర్శన కార్యక్రమం.

-నోడల్ అధికారి నిశాంత్ కుమార్ వెల్లడి.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారంగా రైతు రుణమాఫీ కుటుంబ సభ్యుల వివరాల సేకరణ ప్రారంభించడం జరిగిందని అన్నారు నోడల్ అధికారి నిశాంత్ కుమార్.ఇందులో భాగంగా గురువారం ఫరూక్ నగర్ మండలంలోని హాజీపల్లి, కిషన్ నగర్ గ్రామంలో కుటుంబ నిర్ధారణ సంబంధించిన సమస్యను పరిష్కారం కొరకు ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి,ఆన్లైన్లో కుటుంబ సభ్యులకు ఫోటో మరియు ఆధార్ వివరాలను ప్రభుత్వం ఇచ్చిన ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు.మండల పరిధిలోని ప్రతి గ్రామంలో నిర్వహించి రుణమాఫీ కి సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కరించి,అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారులు తేజ్ కుమార్,గోవర్ధన్,రాంబాబు,ప్రణీత మరియు హాజిపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు మాజీ ఉపసర్పంచ్ సింగారం సుదర్శన్, మరియు మాజీ సర్పంచ్ సింగారం శ్రీనివాస్,గ్రామపంచాయతీ కార్యదర్శి హనుమంత్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు సదుల రామప్ప మరియు సింగారం మధు కుమార్, ఇస్నాతి విష్ణు, కారుకొండ నవీన్, ఇస్నాది శివకుమార్ , కిషన్ నగర్ మాజీ ఎంపీటీసీ శువరాజ్, కిషన్ నగర్ మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు...

## పలు పాఠశాలలను సందర్శించిన కాంప్లెక్స్ హెడ్మాస్టర్







**అక్షర విజేత పిట్లం.** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో ని రాంపూర్ మండల పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద రాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శ్రీలత గారు తమ కాంప్లెక్స్ లోని కోమటి చేరు తండా, బొగ్గుల కుంట తండా, గౌరారమ్ తండా పాఠశాల లను సందర్శించారు. పాఠశాల ఉపాద్యాయుల , పిల్లల హాజరు పట్టికలను పరిశీలించారు, పిల్లల సంఖ్య ఆన్లైన్ లో సరిపోయేలా చూడాలని సూచించారు, బేస్ లైన్ టెస్ట్ , పార్మేటివ్ పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం నాణ్యత తో కూడిన విదంగా వుండే విధంగా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ వారిని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ల ప్రధానోపధ్యాయులు సంతోష్ కుమార్, మనోజ్ కుమార్, మణి, సి ఆర్ పి గోపాల్ ఠాకూర్, తది తరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**అక్షరవిజేత,నిర్మల్ ప్రతినిధి :** సుప్రసిద్ధ భారతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినము పురస్కరించుకొని జాతీయ క్రీడ ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎన్టీఆర్ స్టేడియంలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి విద్యార్థి తమకు ఇష్టమైన ఆటను ఎంచుకొని అందులో ప్రతిభ చూపాలన్నారు. క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం. కలుగుతుందని తెలిపారు. కోకో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడల్లో విద్యార్థులకు,యువతకు క్రీడల లో శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయస్థాయిలో పాల్గొని జిల్లాకు మంచి పేరు వచ్చే విధంగా ఉపాధ్యాయులు, యువజన క్రీడా శాఖ అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం క్రీడాకారులను కలెక్టర్ శాలువాతో సత్కరించి బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**అక్షర విజేత పిట్లం.** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని వివిధ గ్రామా పంచాయతీ పరిధిలో గల పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు.సందర్భంగా ప్రాథమికొన్నత పాఠశాల గౌరారం మద్దెల చెరువు లో తెలుగు భాష దినోత్సవం జరిపారు. తెలుగు భాష యొక్క గొప్పదనం ప్రపంచ భాషల్లో తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో తెలుగును బోధిస్తున్న ఎల్లయ్య కు మరియు మంత్రి మధుసూదన్ కు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శంకర్, ఉపాధ్యా యులు కృష్ణారెడ్డి ,ధనంజయ్, సంధ్య, సంధ్య రాణి, మరియు మద్దెలచెరువు ఉపాధ్యాయులు సుంఖ్య, సిబ్బంది అరుణ్ కుమార్, జ్యోతిలక్ష్మి, శ్రీనివాస్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన బాలికల వసతి గృహంలో హెల్త్ క్యాంప్.



**అక్షర విజేత పిట్లం.** పిట్లం బాలికల వసతి గృహంలో హెల్త్ క్యాంప్ డాక్టర్ అర్జున్, ఆధ్వర్యంలో కార్యక్రమంలో విద్యార్థులకు తగిన పరీక్షలు చేసి మందులు ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ భూమయ్య, వార్డెన్ గంగ వీణ, ఏఎన్ఎం చంద్రకళ, సవిత ఆశ, విద్యార్థులు ,ఉన్నారు.

## పాఠశాలలను క్షేత్ర స్థాయిలో సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం .మనో చౌదరి



ఎలాంటి కంప్లైంట్ వచ్చిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భూంపల్లి మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాల ను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. పాఠశాలను కొత్త భవనాలు ఇటివలే నిర్మించారని అధికారులు తెలపగా చాలా అందంగా ఉందని తెలిపారు. అన్ని సదూపాయలు ఉన్నాయి కావున విద్యార్థులకు మంచి బోధన అందించాలని సూచించారు.



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు కొత్త భవనంలోకి మారగా పాత భవనం ఖాలిగా ఉంది కావున ఆ భవనాన్ని చిన్న చిన్న రిపేర్లు చేసి 10వ తరగతి పరీక్ష పేపర్ల స్పాట్ వ్యాల్యువేషన్ కోసం లేదా సైన్స్ మ్యుజియం ఏర్పాటు చేయడం కోసం సిద్ధం చేసెందుకు జిల్లా విద్యా శాఖ అధికారితో కలిసి చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. భూంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ సందర్శించారు. జిల్లా కలెక్టర్ కు పాఠశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈరోజు అంతర్జాతీయ స్పోర్ట్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించగా అందులో గెలిచిన విద్యార్థులకు శాలువ కప్పి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో ప్రతీ కార్యక్రమంలో పాల్గొనాలి. ఆటలు ఆడాలి. క్రీడాకారుల జీవిత చరిత్ర గురించి వారి చిన్నప్పటి పాఠశాల స్థాయి నుండి క్రీడాకారులుగా ఎదిగి దేశం గర్వించేదగ్గ క్రీడాకారులుగా మారేవరకు వారి కష్టాన్ని గూర్చి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. ఏ ఒక్కరు రాత్రికి రాత్రే పెద్ద క్రీడాకారులు కాలేరు. కష్టపడి నిరంతరం సాధన చేస్తేనే అది సాధ్యమవుతుందని తెలిపారు. వ్యాసరచన పోటీలలో ఏ విషయం అయినా చెప్పింది అవతలి వాళ్ళకి అర్థమవుతుందా లేదా అనే విషయాన్ని తప్పనిసరి గా తెలుసుకోవాలని సూచించారు.

తప్పులు అందరం చేస్తాం కాని ఆ తప్పుల నుండి మనం ఎం నేర్చుకున్నాం అనేది చాలా ముఖ్యం. మీ పాఠశాల ఉపాధ్యాయులు, పరిసరాలు, ఆటలకు, చదువుకు సంబంధించి ఎలాంటి సదుపాయాలైన కల్పించడానికి నేను సిద్ధంగా ఉన్నం మీరు మాత్రం ఉన్నతంగా చదివి ఉన్నత శిఖరాలు చేరాలని తెలిపారు.అనంతరం పాఠశాలలో గల ఇండోర్ గెమ్స్ తరగతి గదిని క్రీడా సామాగ్రిని, టెబుల్ టెన్నిస్ కోర్టు, క్యారమ్ బోర్డు లను పరిశీలించారు. క్రీడలలో పిల్లలను ప్రోత్సహిస్తున్న పిఈటి ని అభినందించారు.

పాఠశాల పరిసరాలలో డైనింగ్ హల్ లో ప్యాన్లు, రోజు వారిగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగ్గా లేదని విద్యార్థులు కలెక్టర్ కి తెలపగా తప్పనిసరి గా రోజు మెను ప్రకారమే పెట్టాలి బియ్యం క్యాలిటిగా లేకుంటే వెనక్కి పంపాలని వంట చేసే సిబ్బంది కి తెలిపారు. మళ్ళీ ఒక సారి అహరం విషయంలో

మిర్దొడ్డి మండలకేంద్రంలోని కస్తూరిభా గాంధి బాలికల విద్యాలయంను క్షేత్ర స్థాయిలో సందర్శించారు. కేజిబివి హస్టల్ నుండి విద్యాలయం మద్యలో దారి ఏర్పాటు, కొతుల బెడద, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ, వాష్ రూం, డార్మెటరీ రూం అధనంగా కావాలని కోరాగా సానుకూలంగా స్పందించారు.ఈ విద్యాలయం లో 350 మంది విద్యార్థులు,10వతరగతి లో 100%, ఇంటర్మీడియెట్ లో 87% ఉత్తీర్ణత సాధించినట్లు ఉపాధ్యాయులు కలెక్టర్ తెలిపారు.

విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ తరగతి గదిలో సబ్జెక్ట్ లో డౌట్స్ అడగాలి. రోజు డౌట్ క్లియరెన్స్ సెషన్ ఉండాలని టిచర్లకు సూచించారు. పాఠశాల విద్య చాలా ముఖ్యమైనది. ప్రతి ఓక్కరు ఎదో ఒకరకంగా విషయాన్ని అర్థం చేసుకుంటారు. ఆలోచన విధానం కూడా వేరువేరుగా ఉంటుంది. ఇంటర్నెట్ లో సర్చ్ చెస్తే చాలా మంది శాస్రవెత్తల పెర్లు వస్తాయు. వారి జీవిత చరిత్రలను గుర్చి వారు శాస్రవెత్తలుగా ఎదిగిన విషయాలను గుర్చి తెలుసుకోవాలి. మీరు వేదైన కొత్తగా ఆలోచించాలి.

ఎదైన కొత్తది కనుకునేటట్లు సబ్జెక్ట్ చదవాలి గణితం, సామాన్య, సాంఘిక, లాంగ్వేజ్ లు ఎదైన క్లీయర్ గా విషయాన్ని ఒకటికి రెండు సార్లు చదివితే విషయ అవగాహన పెంచుకోవాలని సూచించారు. 10వ, ఇంటర్ లో 100% రిజల్ట్స్ సాధించాలి. సమయాన్ని వృదా చేయవద్దని, రోజు పెపర్ రిడింగ్ చెయ్యాలి జివితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పాఠశాల చదువు పూనాది అని ఆల్ ద బెస్ట్ తెలిపారు.

ఆహరంలో నాణ్యత, మెను ప్రకారం, గుడ్లు నాన్ వెజ్ కూరలు పిల్లలకు అందిస్తున్నందుకు అభినందించారు. అలాగే యోగసానాలు ఇంత చక్కగా చేసేలా ప్రోత్సహిస్తున్న టిచర్ లకు అభినందనలు తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ అదికారి రామస్వామి, ఆయా మండల తహసీల్దారు, ఎంపిడిఓలు తదితరులు హాజరయ్యారు.

## ఆపరేషన్ వికటించి మృతి చెందిన వృద్ధుడు

**-వరంగల్ లో దారుణం. వైద్యుల నిర్లక్ష్యమే కారణం.**

**- హాస్పిటల్ ముందు మృతుడి బంధువులు ఆందోళన.**



**అక్షర విజేత, మహాదేవపూర్:** వరంగల్ లో ప్రైవేట్ హాస్పటల్లో దారుణం కంటికి శస్త్రచికిత్స కోసం వచ్చిన దాసరి మదునయ్య అనే వృద్ధుడి ప్రాణాలు మింగేసిన వైద్యుల నిర్లక్షం.
ఆరేపల్లి సమీపంలోని రిలీఫ్ ఆస్పత్రిలో ఘటన. వివరాల్లోకి వెళితే మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామానికి చెందిన దాసరి మదునయ్య కంటి ఆపరేషన్ నిమిత్తం ఆస్పత్రికి వెళ్ళగా ఎడమ కన్నుకు ఆపరేషన్ చేసిన రిలీఫ్ హాస్పిటల్ వైద్యులు
ఆపరేషన్ వికటించడంతో మృతిచెందిన వృద్ధుడు.
ఠాగూర్ సినిమాను తలపించే రీతిలో ఉదయం నుండి హాస్పటల్ వారి హై డ్రామా.
మధ్యాహ్నం తర్వాత పేషంట్ చనిపోయాడని చేతులెత్తేసిన వైద్యులు. దీంతో అతడి భార్య దాసరి లక్ష్మి అతని ఇద్దరు కుమారులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందిన మధునయ్య బంధువులు హాస్పిటల్ ముందు ఆందోళన చేపట్టారు.

## బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేయాలి

**-సభ్యత్వ నమోదు కార్యశాల లక్ష్యం**

**-రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్**



**అక్షర విజేత, తాండూరు** బీజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు
గురువారం తాండూరు పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో సభ్యత్వ(కార్యశాల) నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యు.రమేష్ కుమార్ హాజరై మాట్లాడారు. దేశంలోని పేదల కోసం బీజేపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని అన్నారు. బీజేపీ సభ్యత్వంను విస్తృతంగా చేపట్టి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్, కార్యవర్గ సభ్యులు సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్ సాహు శ్రీలత లక్ష్మీకాంత్, పట్టణ కార్యదర్శులు కింరణ్ ముదిరాజ్, మిట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, మంతటి రాజు, చిదిరి ప్రకాష్, కార్యదర్శులు చందు, బిచ్చప్ప, బూత్ అధ్యక్షులు, ఇంచార్జులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో సమస్యల వలయంగా జంగాల కాలనీ

**-జంగాల కాలనీలో రహదారిపైకి మురుగునీరు**

**-జంగాల కాలనీ పై కన్నెత్తి చూడనీ మున్సిపాలిటీ అధికార యంత్రాంగం**

**-దశాబ్దాల కాలం గడుస్తున్నప్పటికీ కాలనీలో పరిష్కారం కాని సమస్యలు**



**అక్షరవిజేత, దేవరకొండ** దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో 6వ వార్డు జంగాల కాలనీలో నిత్యం సమస్యలతో మురుగు వాసన నీటితో నిత్యం రోగాల బారిన పడుతూ జీవనం కొనసాగిస్తున్న దేవరకొండ జంగాల కాలనీ వాసులు
జంగాల కాలనీ గడచిన పది సంవత్సరాల్లో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. ఈ కాలనీలో అసంతృప్తిగా సీసీ రోడ్డు, కాలువలు లేవు, తాగునీటి పైపులైన్ వద్ద కూడా మురుగు నీరు విలయతాండవం చేయడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఇంత జరుగుతున్నా తమ సమస్యలు పట్టించుకునే నాథుడే కరువయ్యారని జంగాల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలనీలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో శిలాఫలకాల అభివృద్ధి తప్ప కాలనీలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని మున్సిపాలిటీ పరిధిలో తమ గోడును ముసలోడుతో పాటు కాలనీ ప్రజలు అందరూ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్ కు తెలియపరిచిన వారు కాలనీలో ఎటువంటి సమస్యలను తీర్చడంలో పూర్తిగా మున్సిపాలిటీ అధికారులు విఫలమయ్యారని కాలనీ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్న చినుకు పడితే కాలనీలో రోడ్డుపై మురికి నీరు ప్రవహిస్తుందని అసంతృప్తిగానే మురికి కాలువల నిర్మాణం చేపట్టడంతో కాలనీలో పరిస్థితి మరింత దయనీయంగ మారిందని వర్షాకాలంలో కాలనీలో చిన్న పిల్లల, పెద్దలు ఈ వర్ష కి మురుగనీరు రోడ్డుపై



ప్రవహించడంతో అనేక రోగాలకు గురవుతున్నారని కాలనీ ప్రజలు తెలిపారు. కాలనీలో సిసి రోడ్లు నిర్మాణాలకు గత పాలకవర్గం చర్యలు తీసుకోలేదు అని నిర్మాణాలు చేపట్టిన సిసి రోడ్లకు%జూ% డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణాలు చేపట్టకపోవడం వాడుక నీరు రోడ్ల పైన నిల్వ ఉండి నాచుతేరి దోమలకు నిలయాలుగా మారాయి అని,రోడ్డుపై మురుగునీరు నిల్వలతోపాటు తాగునీటి కుళాయిల వద్ద మురుగునీరు నిల్వలు ఉండడంతో వ్యాధులు సంభవిస్తున్నాయని కాలనీవాసులు చెబుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు, మున్సిపాలిటీ పాలకవర్గం పట్టించుకునే దాఖలాలు కనిపించలేదు. దోమలు కారణంగా విష జ్వరాలు, డెంగీ, డయోరియా వంటి వ్యాధులు ఒకరి నుంచి మరొకరికి సంభవిస్తున్నాయనీ కాలనీవాసులు చెబుతున్నాయి. తమ కాలనీపై మున్సిపాలిటీ అధికారులు పాలకవర్గం వివక్షత చూపుతోందని కాలనీ కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్లుగా నుంచి ఈ దళిత కాలనీకి అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందని చెబుతున్నారు.
అసలు మున్సిపాలిటీ పాలకవర్గం, జంగాల కాలనీ వార్డ్ కౌన్సిలర్ స్వయాన కాలనీ పరిస్థితిని పలుమార్లు తెలియపరిచిన మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గం చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు
ఇప్పటికైనా దళిత కాలనీ అభివృద్ధికి అధికారులు, పాలకవర్గం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.జంగాల కాలనీ అభివృద్ధికి ప్రస్తుత ప్రభుత్వాలు కృషి చేయాలని వారు కోరారు

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com